DATE: 03-08-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 108

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

బుధవారం 03 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



సిఏఏ అమలుకు రంగం సిద్ధం
హోంమంత్రి అమిత్‌షాతో సువేందు అధికారి భేటీ 5లో



భారత్ ఖాతాలో మరో బంగారు పతకం
కామన్వెల్త్ క్రీడల్లో భారత్ ఖాతాలో ఐదో స్వర్ణం 5లో

## బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రాకు జీఎస్టీ వర్తించదు

- ఆహార పదార్థాలపై 5శాతం జీఎస్టీకి అన్ని రాష్ట్రాలూ అంగీకరించాయి
- రూపాయి పతనమేమీ కాలేదు
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,అగస్టు2:** బ్యాంకుల నుంచి నగదు విత్‌డ్రా చేస్తే ఎలాంటి జీఎస్టీ ఉండదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టంచేశారు. ప్రింటర్ నుంచి బ్యాంకులు కొనుగోలు చేసే చెక్‌బుక్‌లపైనే జీఎస్టీ ఉంటుందన్న ఆమె.. వినియోగదారుల చెక్‌బుక్‌లపై పన్ను ఉండదన్నారు. దేశంలో ధరల పెరుగుదల అంశంపై రాజ్యసభలో మంగళవారం జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆమె సమాధానం ఇచ్చారు. ముందుగా ప్యాక్ చేసి లేబుల్ వేసిన ఆహార పదార్థాలపై 5శాతం జీఎస్టీ మిగతా 2లో..

## మంకీపాక్స్‌పై ఆందోళన అవసరం లేదు

- ఇది కొత్త వైరస్ కానేకాదు
- ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేశాం
- వ్యాక్సిన్ తయారీకి ప్రయత్నాలు చేస్తున్నాం
- కరోనా కష్టాల్లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నాం
- రాజ్యసభలో కేంద్రమంత్రి మాండవీయ వెల్లడి
- కేరళలో మరో మంకీపాక్స్ కేసు నమోదు

**న్యూఢిల్లీ,అగస్టు2:** మంకీపాక్స్ విషయంలో దేశ ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ పేర్కొన్నారు. వైరస్ కట్టడికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామన్న మంత్రి.. వ్యాక్సిన్ విషయంలోనూ చకచకా అడుగులు మిగతా 2లో..

# వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

## ప్రత్యేక తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదు
## టీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగితేనే ప్రజలకు మేలు



- తెలంగాణ ఏర్పాటులో సుష్మా స్వరాజ్ కీలక భూమిక
- డిజైన్ లోపాల వల్లనే కాళేశ్వరం మునక
- కేసీఆర్‌కు ఎటిఎంలా మారిన కాళేశ్వరం
- తెలంగాణలో బీజేపీ జంగ్ సైరన్ మోగించింది
- వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అన్న కేంద్రమంత్రి షెకావత్
- కేసీఆర్ కుటుంబాన్ని వదిలేది లేదన్న కిషన్ రెడ్డి
- కేసీఆర్ గద్దె దిగితేనే తెలంగాణకు విముక్తి
- అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కదలాలి
- ప్రతి ఒక్కరూ ఉగ్రనరసింహులు కావాలి
- నారసింహుడిని ముంచి రియల్ వ్యాపారం చేస్తున్న కేసీఆర్
- గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగురేస్తామన్న బండి
- కేసీఆర్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలన్న ఈటల

**యాదాద్రి భువనగిరి,అగస్టు2:** పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం గద్దె దిగితేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ జంగ్ సైరన్ మోగించిందని..వచ్చే ఎన్నికల్లో బండి సంజయ్ నాయకత్వంలో అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందన్న ఆయన.. ఇక్కడి ప్రజలు సుష్మా స్వరాజ్‌ను చిన్నమ్మగా పిలుచుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో ఒక కుటుంబం మాత్రమే బాగుపడుతోందని..కేసీఆర్ కుటుంబ పాలన అంతమయ్యే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో అవినీతి, కుటుంబ పార్టీలకు మాత్రమే కేసీఆర్ మద్దతు ఇచ్చారని ఆరోపించారు. అణగారిన వర్గాలంటే కేసీఆర్‌కు గిట్టదన్నారు. యాదగిరిగుట్టలో బండి సంజయ్ ప్రాంభించిన బీజేపీ ప్రజా సంగ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించిన షెకావత్.. సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందలు తెలిపారు. ఎంతో పవిత్ర స్థలమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బండి సంజయ్ మిగతా

## ఆధునిక టెక్నాలజీతో కమాండ్ కంట్రోల్ సిస్టమ్

- 600 కోట్ల వ్యయంతో భవన నిర్మాణం
- ఎక్కడ ఏం జరిగినా తెలుసుకునే వీలు
- 4న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం
- సెంటర్‌ను సందర్శించిన మంత్రులు, డీజీపీ తదితరులు



**హైదరాబాద్,ఆగస్ట్2:** రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ దేశానికే మణిహారం లాంటిదని మంత్రి తలసాని అన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిని తోణం తెలుసుకునే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన కమాండ్ కంట్రోల్ భవనాన్ని హోమ్ మంత్రి మమ్మూద్ అలీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవన నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయి. సుమారు 600కోట్ల రూపాయలతో ఈ భవనాన్ని రూపొందించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఈ కమాండ్ కంట్రోల్ భవనాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. జర్మనీ, ఆస్ట్రేలియా, సింగపూర్ లాంటి దేశాల్లో ఉన్న టెక్నాలజీ ని ఉపయోగించామన్నారు. అన్ని శాఖలను అనుసంధానం చేస్తూ కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేశాం. దీంతో రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత మెరుగవుతాయన్నారు. ఈనెల 4న సీఎం కేసీఆర్ కమాండ్ కంట్రోల్ ను ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో డీజీపీ మహేందర్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మిగతా 2లో..

# అల్‌ఖైదా అగ్రనేత అల్ జవహరి హతం

## కాబూల్ డ్రోన్ దాడుల్లో మట్టుపెట్టిన అమెరికా దళాలు
## ధృవీకరించిన తాలిబన్ ప్రభుత్వం



**వాషింగ్టన్,అగస్టు2:** అల్ ఖైదా ముఖ్యనాయకుడు అల్‌- జవహరీ హతమయ్యాడు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో జరిపిన డ్రోన్ దాడిలో తామే అల్‌- జవహరీని మట్టుబెట్టినట్టు స్వయానా అమెరికా ప్రకటించింది. మరోవైపు ఆఫ్ఘనిస్థాన్ లో చేపట్టిన ఓ విజయవంతమైన ఉగ్రవాద నిరోధన ఆపరేషన్ కు సంబంధించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటన చేశారు. అల్ ఖైదా చీఫ్ అల్ జవహరీ మరణించినట్టు వెల్లడించిన బైడెన్... అమెరికా ప్రజలకు హాని కలిగిస్తే ఎక్కడున్నా పట్టుకుంటామని స్పష్టం చేశారు. మిగతా 2లో..

## ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యాయత్నం

- ఇంటివద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి అరెస్ట్
- అతనివద్ద నుంచి మారనాయుధాలు స్వాధీనం
- కల్లెడ సర్పంచ్ భర్తగా గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్,ఆగస్ట్2:** ఆర్మూర్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12 లోని వేమూరి ఎన్‌క్లేవ్ లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసం వద్ద ఈ ఘటన జరిగింది. ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై హత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం కల్లెడ గ్రామ సర్పంచ్ భర్త ప్రసాద్ గౌడ్ గా గుర్తించారు. తన భార్యను సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ మిగతా 5లో..



## అంగరంగ వైభవంగా వజ్రోత్సవాలు నిర్వహించాలి

## స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలపై సీఎం కేసీఆర్ సమీక్ష
## అధికారులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్,అగస్ట్2:** 'స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం' లో భాగంగా ఆగస్టు 8 నుంచి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే రోజు వారీ కార్యక్రమాలను సమీక్షించారు. ఆగస్టు 15న ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రతి ఇంటిపై జాతీయ జెండా కార్యక్రమం విజయవంతమయ్యే విధంగా తీసుకోవాల్సిన చర్యలను సీఎం సూచించారు. ఇందుకు సంబంధించి 9వ తేదీ నుంచే రాష్ట్రవ్యాప్తంగా జాతీయ పతాకాల పంపిణీ చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో జరగాలన్నారు. వజ్రోత్సవ వేడుకల ప్రారంభోత్సవ సమారోహాన్ని హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఘనంగా నిర్వహించాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా ఆర్మీ, పోలీస్ బ్యాండుతో రాష్ట్రీయ సెల్యూట్, జాతీయ గీతాలాపన, స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన నిర్వహించాలన్నారు. అనంతరం స్వాగతోపన్యాసంతో పాటు, అధ్యక్షులవారి తొలిపలుకులు, సీఎం వజ్రోత్సవ వేడుకల ప్రత్యేక సందేశం ప్రసగం, వందన మిగతా 5లో..

## టీఆర్ఎస్‌కు బిగ్ షాక్!!

- పార్టీకి గుడ్ బై చెప్పనున్న మంత్రి ఎర్రబెల్లి తమ్ముడు
- ఈనెల 7న తన నిర్ణయాన్ని ప్రకటిస్తానన్న ప్రదీప్ రావు

**హైదరాబాద్,అగస్ట్2:** తెలంగాణలో అధికార టీఆర్ఎస్కు మరో షాక్ తగలబోతోంది. తెలంగాణ మంత్రి, టీఆర్ఎస్ ముఖ్యనేత మిగతా 2లో..


## ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజగోపాల్ రెడ్డి రాజీనామా

- ఏ పార్టీలో చేరే విషయమై దాటవేత
- మునుగోడు అభివృద్ధికోసమేనని వ్యాఖ్య
- తెలంగాణ కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లు కష్టపడ్డాం
- తమకు కాదని కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు తిట్టినవారికి పదవులు
- వాళ్ల కింద పనిచేయలేమన్న రాజగోపాల్ రెడ్డి
- రేవంత్‌పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ ఫైర్
- తెలంగాణలో కుటుంబపాలన సాగుతోందని ఆరోపణ
- రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చేశారని విమర్శ



**హైదరాబాద్,అగస్ట్2:** తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. తెలంగాణలో కుటుంబపాలన సాగుతోందని ఆరోపించారు. కేవలం కేసీఆర్ కోసమే తెలంగాణ తెచ్చినట్టు అనిపిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి.. రాష్ట్రానికి అప్పులకుప్పగా మార్చేశారని విమర్శించారు. సామాన్య పేద కుటుంబాల్లో మిగతా 2లో..

## ప్రజానాడి




## కాంగ్రెస్ పాలిట విశ్వాసఘాతకులు

- కాంట్రాక్టుల కోసం కక్కుర్తి
- కన్నతల్లి లాంటి కాంగ్రెస్ ను అవమానించేలా వ్యాఖ్యలు
- ఆర్థిక లావాదేవీల కోసమే పార్టీని వీడుతున్నారు
- మోదీ,అమిత్ షా విసిరిన ఎంగిలిమెతుకులకు ఆశపడుతున్నారు
- రాజగోపాల్ రెడ్డిపై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- మునుగోడు ఉపఎన్నికకు సిద్ధమని హెచ్చరికలు
- స్ట్రాటజీ అండ్ క్యాంపెయిన్ కమిటీని ప్రకటించిన కాంగ్రెస్

**హైదరాబాద్,అగస్ట్2:** కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మిగతా 5లో..

## గోదారి వరదల్లో నష్టపోయిన "కేజ్ కల్చర్" బాధితులకు పరిహారానికి కృషి

### ఆర్థిక మంత్రి హారిష్ రావు, ప్లానింగ్ బోర్డ్ ఉపాధ్యక్షులు వినోద్ హామీ



**హైదరాబాద్ ఆగస్ట్ 02 (ప్రజా మంటలు) :** ఎల్లంపల్లి నీటిపారుదల ప్రాజెక్టులో ఔత్సాహిక మత్స్యకారులు ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న "కేజ్ కల్చర్" యూనిట్లు గోదావరి నదికి సంభవించిన ఇటీవలి భారీ వరదల్లో మిగతా 5లో..

## బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రాకు
# జీఎస్టీ వర్తించదు

**మొదటిపేజీ తరువాయి..**

విధించే ప్రతిపాదనకు జీఎస్టీ కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాలూ అంగీకరించాయని.. ఆ ప్రతిపాదనకు ఒక్కరు కూడా వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. ఆస్పత్రి పడకలు/ఐసీయూలకు జీఎస్టీ లేదన్న ఆమె.. రోజుకు రూ.5000 అద్దె చెల్లించే గదులకు మాత్రమే జీఎస్టీ విధించినట్టు తెలిపారు. పేదలు వినియోగించే ఏ వస్తువు పైనా పన్ను విధించలేదన్న నిర్మలా సీతారామన్.. ముందుగా ప్యాక్ చేసి లేబుల్ వేసిన వస్తువులపైనే 5శాతం జీఎస్టీ విధిస్తున్నాం తప్ప విడిగా విక్రయిస్తే ఎలాంటి పన్నూ ఉండదని తెలిపారు. ప్రతీ రాష్ట్రం తృణధాన్యాలు, పప్పులు, పెరుగు, లస్సీ, మజ్జిగ వంటి కొన్ని ఆహార పదార్థాలపై పన్ను విధించాయంటూ ఆహార పదార్థాలపైనా తాజాగా కేంద్రం జీఎస్టీ విధించడాన్ని సమర్థించుకున్నారు. శ్మశానవాటికలకు జీఎస్టీ లేదని.. కొత్త శ్మశానవాటికల నిర్మాణంపై మాత్రం పన్ను ఉంటుందని స్పష్టంచేశారు. ఇతర దేశాల్లో ద్రవ్యోల్బణాన్ని పోల్చుతూ ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్లే భారత్‌లో ద్రవ్యోల్బణం రేటు 7శాతంగా ఉందన్నారు. ధరల పెరిగాయన్నది ఎవరూ కాదనలేని అంశమని.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు కేంద్రం తన వంతు కృషిచేస్తోందన్నారు. ఇటీవల రూపాయి విలువ భారీగా పతనమైన వేళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభ వేదికగా వివరణ ఇచ్చారు. వాస్తవానికి రూపాయి విలువలో ఎలాంటి పతనం లేదని పేర్కొన్నారు. దాని సహజరీతిలోనే అది ముందుకు సాగుతోందని వ్యాఖ్యానించారు. ఆర్‌బీఐ నిరంతరం రూపాయి కదలికలపై దృష్టి సారిస్తోందని తెలిపారు. అయితే, అవసరమైనప్పుడు కేవలం ఒడుదొడుకులను కట్టడి చేసేందుకు మాత్రమే ఆర్‌బీఐ మధ్యలో జోక్యం చేసుకుంటోందని వివరించారు. అంతే తప్ప రూపాయి విలువను నిర్దేశించే చర్యలేమీ చేపట్టడం లేదని తెలిపారు. ఇతర దేశాల తరహాలో ప్రభుత్వంగానీ, ఆర్‌బీఐగానీ రూపాయి విలువ విషయంలో జోక్యం చేసుకోవడం లేదని సీతారామన్ తెలిపారు. రూపాయి సహజరీతిలో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. అయితే, దీర్ఘకాలంలో రూపాయి బలోపేతానికి కావాల్సిన చర్యలపై మాత్రం ప్రభుత్వం, ఆర్‌బీఐ దృష్టి సారించాయని తెలిపారు. ప్రవాస భారతీయులు విదేశీ కరెన్సీల్లో డబ్బులు బదిలీ చేసేందుకు అనుమతి ఇవ్వాలని విపక్ష సభ్యులు మంత్రికి సూచించారు. దీనికి ఆమె సమాధానమిస్తూ.. ఈ అంశం తమ పరిధిలోనిది కాదని, దీన్ని ఆర్‌బీఐ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువలో ఒడుదొడుకులు కనిపించినప్పటికీ.. ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే మాత్రం బలంగా ఉందని సీతారామన్ తెలిపారు.

## ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి
# రాజగోపాల్ రెడ్డి రాజీనామా

**మొదటిపేజీ తరువాయి..**

సంతోషం లేదని అన్నారు. తెలంగాణ వచ్చిన ఫలితాలు కొద్దిమంది మాత్రమే అనుభవిస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుల కారణంగా తెలంగాణలో శ్రీలంక తరహా పరిస్థితులు వచ్చినా.. రావొచ్చని అన్నారు. తన నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని.. కానీ అవేవీ ఫలించలేదని అన్నారు. కొద్దిరోజుల నుంచి తన రాజీనామాపై చర్చ జరుగుతోందని.. అయితే ఈ చర్చను ఉద్దేశ్యపూర్వంగా తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తన రాజీనామా ద్వారా ఉప ఎన్నిక జరగబోయే మునుగోడులో ప్రజలకు మేలు జరుగుతుందని.. ఉప ఎన్నికల్లో ఎవరు గెలుస్తారని మునుగోడు ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. తనకు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉందని.. కానీ తెలంగాణలో అధికార టీఆర్ఎస్ అరాచక పాలనకు చరమగీతం పాడటం బీజేపీకి మాత్రమే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఎందుకు చర్యలు తీసుకుంటుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లు కష్టపడిన తమకు కాదని.. కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు తిట్టిన వాళ్లకు పదవులకు ఇచ్చి వాళ్ల కింద పనిచేయాలని తమకు చెప్పడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ కోసం తాము కష్టపడి.. బయట నుంచి వచ్చిన వ్యక్తులను ముఖ్యమంత్రులను చేయాలా అని ఆయన ప్రశ్నించారు. ఒకటి రెండు రోజుల్లో స్పీకర్ నుంచి సమయం తీసుకుని తన రాజీనామా లేఖను సమర్పిస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్ తరహాలోనే తమ నియోజకవర్గంలో కూడా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాను పార్టీ మారే ముందు వేల మంది ప్రజలను కలిశానని తెలిపారు. తాను గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని.. తెలంగాణలో అరాచక పాలన పోవాలంటే ప్రధాని మోదీ, అమిత్ షా నాయకత్వంలోనే సాధ్యమవుతుందని అన్నారు. ఉపఎన్నిక వస్తే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు. తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజకీయాల గురించి మాట్లాడబోనని.. ఆయన రాజకీయాలు గురించి ఆయనే నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు.

## పార్థా ఛటర్జీకి చేదు అనుభవం

**ఇఎస్ఐ ఆస్పత్రి వద్ద చెప్పు విసిరిన మహిళ**

కోల్‌కతా,అగస్టు2: కోట్లాది రూపాయల వెస్ట్ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో ఈడీ అరెస్టు చేసిన పశ్చిమబెంగాల్ మాజీ మంత్రి పార్థా ఛటర్జీకి మంగళవారంనాడు చేదు అనుభవం ఎదురైంది. ఈఎస్ఐ ఆసుపత్రి వెలుపల ఆయనపై ఓ మహిళ



ఆవేశంగా చెప్పు విసిరింది. ఈఎస్ఐలో చికిత్స కోసం వచ్చిన ఆమెను అంటాలా నివాసి సుభద్ర ఘార్విగా గుర్తించారు. ఆయనపై షూ విసిరేందుకే ఇక్కడకు వచ్చాను. పేద ప్రజలు చమటోడ్చి సంపాదించినన సొమ్మును ఆయన దండుకున్నారు. ఆయన మాత్రం లగ్జరీ కార్లలో తిరుతున్నాను. నేను విసిరిన షూ ఆయన తలకు తగిలి ఉంటే ఎంతో సంతోషించేదాన్ని అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంత పెద్ద స్థాయిలో అవినీతి జరగడం, రూ.55 కోట్లకు పైగా నగదు పట్టుబడటంతో పశ్చిమబెంగాల్ ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతు న్నారని ఆమె చెప్పారు. నగదు కుంభకోణం బయటపడిన తర్వాత కూడా ఎందుకు ఆయనకు ఖరీదైన నసేవలు అందిస్తున్నారని ప్రశ్నించారు. వీల్‌చైర్ సౌకర్యం ఎందుకు ఇస్తున్నారు? ఆయన నడవలేరా? అంటూ ఆమె అగ్రహం వ్యక్తం చేసింది. కోట్లాది రూపాయల డబ్ల్యూబీఎస్ఎస్సీ కుంభకోణంలో జూలై 23న పార్థా ఛటర్జీని ఈడీ అరెస్టు చేసింది. ఆ వెనువెంటనే పీఎంఎల్‌ఏ కోర్టు ముందు హాజరుపరిచింది. దీంతో ఆయనను నాలుగు రోజల పాటు ఈడీ కస్టడీకి కోర్టు అప్పగించింది. కాగా, విచారణకు పార్థా ఛటర్జీ సహకరించడం లేదని, చాలా అలసటగా ఉందంటూ ప్రశ్నలకు సమాధానాలు ఎగవేస్తున్నారని ఈడీ అధికారులు తెలిపారు. పట్టుబడిన సొమ్ము తనది కాదంటూ పార్థా ఛటర్జీ చెబుతున్నందున ఆ సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై ఆరా తీస్తున్నామని అన్నారు.

## మంకీపాక్స్‌పై ఆందోళన అవసరం లేదు

**మొదటిపేజీ తరువాయి..**

వేస్తున్నట్లు చెప్పారు. దేశంలో మంకీపాక్స్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మాండవీయ.. దేశ ప్రజలకు కీలక సూచనలు చేశారు. వైరస్‌పై రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇన్ఫెక్షన్లు వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రాజ్యసభలో మాట్లాడిన ఆయన.. పౌరులెవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. 'మంకీపాక్స్ వంటి వ్యాధుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఇప్పటికే కేంద్రం తరపున నీతి ఆయోగ్ సభ్యుడి కేసుల పర్యవేక్షణ, కట్టడి కోసం ప్రభుత్వానికి దిశానిర్దేశర చేసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు నేతృత్వం వహిస్తారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇందులో కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులతోపాటు దేశంలోని ప్రధాన వైద్య, పరిశోధనా సంస్థల ప్రతినిధులూ సభ్యులుగా ఉంటారని తెలిపాయి. వైరస్ నిర్ధరణ, చికిత్సలకు సంబంధించి వసతుల విస్తరణ, అవసరమైన ఏర్పాట్లు, వ్యాక్సిన్ తయారీ తదితర అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ సూచనలు చేస్తుంది. 'దేశంలో మంకీపాక్స్ కేసుల నిర్వహణలో ఈ టాస్క్‌ఫోర్స్ సహాయ పడుతుంది. ఆయా రాష్ట్రాల్లో నమోదయ్యే కేసులను సమన్వయం చేస్తుంది. అవసరమైతే సూచనలు జారీ చేస్తుంది' అని ఓ సీనియర్




నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశాం. టాస్క్‌ఫోర్స్ అధ్యయనం చేసిన తర్వాత వారి సలహాలు స్వీకరించి.. తర్వాతి చర్యలు తీసుకుంటాం. కేరళ ప్రభుత్వానికి కేంద్రం నుంచి ఎలాంటి సహాయం కావాల్సి వచ్చినా.. తప్పకుండా చేస్తాం. ఈ విషయంపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం మార్గదర్శనం చేస్తోందని మాండవీయ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మంకీపాక్స్ కేసులు రావడం ప్రారంభమైనప్పటి నుంచే ముందుజాగ్రత్తలు మొదలుపెట్టామని అన్నారు.. కేరళలో తొలి కేసు రావడానికి ముందే మార్గదర్శకాలు విడుదల చేశాం. ప్రయాణికుల స్క్రీనింగ్ రిపోర్టులను సంబంధిత అధికారులకు పంపించాలని విదేశీ ప్రభుత్వాలను కోరాం. ఈ వ్యాధి కొత్తదేం కాదు. 1970ల నుంచి ఆఫ్రికాలో కేసులు నమోదవుతున్నాయి. డబ్ల్యూహెచ్ఓ దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించింది. దేశంలో కూడా పర్యవేక్షణ ప్రారంభమైంది. నిరంతర నిఘాతో వ్యాధిని అదుపులో ఉంచొచ్చని మాండవీయ పేర్కొన్నారు. మంకీపాక్స్ కట్టడికి వ్యాక్సిన్ అందుబాటులోకి తెచ్చేందుకు ఐసీఎంఆర్ సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. తొలిసారి వైరస్ స్ట్రెయిన్‌ను మంకీపాక్స్ నుంచి ఐసీఎంఆర్ వేరు చేసినట్లు చెప్పారు. దీన్ని వ్యాక్సిన్ తయారు చేసే సంస్థలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకోసం ప్రతిపాదనలు సైతం పంపామని వివరించారు. మంకీపాక్స్ కొత్త వైరస్ ఏం కాదు. భారత్‌కు, ఈ ప్రపంచానికి అది కొత్తేం కాదు. దశాబ్దాల నుంచే ఆఫ్రికాలో ఉంది. కరోనా టైంలో ఎన్నో మంచి పాఠాలు నేర్చుకున్నాం. కాబట్టి, మంకీపాక్స్ గురించి భయపడాల్సిన అవసరం లేదు. దేశంలో వరుసగా మంకీపాక్స్ కేసులు వెలుగుచూస్తూనే ఉన్నాయి. దిల్లీలో సోమవారం ఓ నైజీరియా వాసికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఒక్క కేరళలోనే మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. బుధవారం కేరళలో మరో కేసు వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరోవైపు, దిల్లీలో మంకీపాక్స్ సోకిన తొలి వ్యక్తి కోలుకున్నాడు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్రం.. దేశంలో మంకీపాక్స్ అధికారి తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణికులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 1970 నుంచే ఆఫ్రికాలో మంకీపాక్స్ కేసులు వెలుగు చూశాయి. ఈ ఏడాది మరో 75 దేశాల్లో వెలుగు చూసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వైరస్ మీద ప్రత్యేక దృష్టి సారించింది కూడా. వైరస్ బారిన పడ్డ వాళ్లకు ఐసోలేషన్ కోసం రెండు వారాల గడువు రికమండ్ చేసినట్లు పేర్కొన్న ఆయన.. వ్యాక్సిన్ తయారీ అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. కేరళలో మరో మంకీపాక్స్ కేసు నమోదు అయింది. యూఏఈ నుంచి వచ్చిన వ్యక్తి పాజిటివ్‌గా తేలాడు. దీంతో కేరళలో మంకీపాక్స్ సోకిన వారి సంఖ్య అయిదుకు చేరుకున్నది. ఇక దేశవ్యాప్తంగా ఆ వైరస్ కేసుల సంఖ్య ఏడుకు చేరింది. మంకీపాక్స్ లాంటి లక్షణాలతోనే ఇటీవల ఓ వ్యక్తి కేరళలో మృతిచెందిన విషయం తెలిసిందే. కేరళలో కొత్త మంకీపాక్స్ కేసు నమోదు అయినట్లు మంత్రి వీణా జార్జి తెలిపారు. మల్లప్పురంలో 30 ఏళ్ల పేషెంట్ చికిత్స తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. జూలై 27వ తేదీన యూఏఈ నుంచి అతను కోజికోడ్ వచ్చాడు. మంజేరీ మెడికల్ కాలేజీలో అతను చికిత్స పొందుతున్నాడు. ఇటీవల మంకీపాక్స్ లక్షణాలతో మరణించిన కేసులో త్రిసూర్ జిల్లాలో 20 మందిని క్వారెంటైన్ చేశారు. మరోవైపు దేశంలో కొవిడ్ కేసులు భారీగా తగ్గాయి. కొత్తగా 13 వేల 737 మందికి వైరస్ సోకగా.. మరో 34 మంది చనిపోయారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు తగ్గగా.. మరణాలు పెరిగాయి. గడిచిన 24 గంటల్లో 17 వేల 897 మంది కోలుకున్నారు.

రికవరీ రేటు 98.49 శాతానికి పెరిగింది. దేశంలో ప్రస్తుతం లక్షా 39 వేల 792 యాక్టివ్ కేసులున్నాయి. దేశంలో ఇప్పటివరకు 204.6 కోట్లకు పైగా టీకా డోసులను కేంద్రం పంపిణీ చేసింది. ప్రపంచవ్యాప్తంగా 5 లక్షల 21 వేల 965 కొత్త కేసులు రాగా... వెయ్యి 259 మంది మరణించారు. జపాన్ లో లక్షకు పైగా కేసులు రాగా.. 78 మంది చనిపోయారు. అమెరికాలో కొత్తగా 54 వేలకు పైగా కేసులు రాగా.. 149 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఆధునిక టెక్నాలజీతో కమాండ్ కంట్రోల్
# సిస్టమ్

**మొదటిపేజీ తరువాయి..**

కోలేటి దామోదర్ గుప్తా, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మాగంటి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు. దేశానికే తలమానికంగా నిలువనున్న పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తయ్యాయని, 4న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. ఆధునిక హంగులతో హైదరాబాద్ బంజారాహిల్స్‌లో రూపుదిద్దుకున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ తెలంగాణకు మకుటంగా ఉంటుందని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సంబంధించిన విషయాలను డీజీపీ మహేందర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వారికి వివరించారు. అన్ని శాఖలను అనుసంధానం చేస్తూ రూపుదిద్దుకున్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో హైదరాబాద్‌లో భద్రత మరింత పటిష్ఠం కానుందని హోంమంత్రి తెలిపారు. ఐదు టవర్లు.. ఒకేసారి లక్ష సీసీ కెమెరాల దృశ్యాలను వీక్షించేందుకు భారీ వీడియో వాల్.. 30 పెటాబైట్ల సామర్థ్యం ఉన్న సర్వర్లు.. కృత్రిమ మేధ వినియోగం.. డీజీపీ, కమిషనర్ ఛాంబర్లు.. ఓ టవర్‌పైన హెలిప్యాడ్.. హైదరాబాద్ నగర నడిబొడ్డున నిర్మించిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రత్యేకతలివి. రాష్ట్రంలో ఏ మూలన ఉన్నా సీసీ కెమెరాలో నిక్షిప్తమైన దృశ్యాలనైనా ఇక్కడ వీక్షించవచ్చు. శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా.. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడూ కీలక శాఖలను ఇక్కడి నుంచి అప్రమత్తం చెయ్యొచ్చు. ఈ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తే పోలీసింగ్‌లో దేశానికే తలమానికంగా నిలవనుంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగించి దృశ్యాలను విశ్లేషించనున్నారు. ఉదాహరణకు ఎవరైనా అనుమానితుడు రాష్ట్రంలోకి వచ్చినట్లు సమాచారముంటే చాలు.. అతడి ఫొటోను డేటాతో అనుసంధానం చేస్తారు. అతడు రాష్ట్రంలోని ఏ సీసీ కెమెరా పరిధిలోకి వచ్చినా కృత్రిమ మేధ పరిజ్ఞానం ద్వారా సమీపంలోని పోలీసులను కంప్యూటరే అప్రమత్తం చేస్తుంది. ఇలాంటి అనలిటికల్ సాఫ్ట్‌వేర్‌తో కూడిన కెమెరాల్ని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కువగా ఏర్పాటు చేసి.. సెంటర్‌కు అనుసంధానిం చనున్నారు. ఆటోమేటిక్ వెహికిల్ రికగ్నిషన్ సిస్టమ్‌తో కూడిన కెమెరాలను మరింత నిశితంగా విశ్లేషించి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడేవారిని గుర్తించనున్నారు. 360 డిగ్రీల కోణంలో తిరిగే కెమెరాల ఫీడ్‌నూ సమర్థంగా విశ్లేషించనున్నారు.

## అంగరంగ వైభవంగా వజ్రోత్సవాలు
# నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి..**

సమర్పణ కార్యక్రమం ఉంటుంది.

వేడుకల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, మేయర్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, అన్ని జిల్లాల రైతుబంధు సమితి అధ్యక్షులు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వివిధ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, అన్ని శాఖల హెచ్ఓడీలు, జిల్లా కేంద్రాల్లో ఉండే అందరు ఐఏఎస్, ఏపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, ఆర్మీ ఎయిర్ ఫోర్స్ తదితర రక్షణ రంగానికి చెందిన కమాండర్స్, వివిధ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ముఖ్యాధికారులను, తదితర రెండు వేల మంది ఆహుతుల సమక్షంలో వేడుకలను నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, స్టార్ హెూటల్లు, దవాఖానాల్లో, షాపింగ్ మాల్స్‌లో ప్రత్యేక అలంకరణలను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ భవనాలు ఇతర ప్రతిష్టాత్మక భవనాలను ముఖ్యమైన పబ్లిక్ ప్లేసుల్లో ఈ పదిహేను రోజుల పాటు విద్యుత్ దీపాలు, ప్రత్యేకాలంకరణలను ఏర్పాటు చేయాలి. జాతీయ జెండా ఎగరవేయాలి.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు, వక్తృత్వ పోటీ, వ్యాస రచన పోటీ, చిత్రలేఖనం, దేశభక్తి గీతాల పోటీలు.

ఉపాధ్యాయులు, లెక్చరర్లకు దేశభక్తిపై కవితారచన పోటీలు నిర్వహించాలి.

ప్రతి రోజూ ప్రార్థన సమయంలో అన్ని రకాల విద్యాసంస్థల్లో ఎంపిక చేసిన దేశభక్తి గీతాలను మైకుల ద్వారా వినిపించాలి.

రిచర్డ్ అటెన్ బరో నిర్మించి, దర్శకత్వం వహించిన గాంధీ సినిమాను రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిరోజూ ప్రదర్శించాలి.

గ్రామం మండల జిల్లా రాష్ట్ర స్థాయిల్లో ఫ్రీడం కప్ పేరుతో ఆటల పోటీల నిర్వహించాలి. విజేతలకు బహుమతులు ప్రధానం చేయాలి.

వజ్రోత్సవాల సందర్భంగా విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వర్గాల వారిని కలుపుకొని ప్రత్యేక ర్యాలీలు నిర్వహించాలి.

ఈ పదిహేను రోజుల వేడుకల్లో ఒక రోజున రాష్ట్రమంతటా ఏక కాలంలో, ఎక్కడివాళ్లక్కడ 'తెలంగాణ రాష్ట్ర సామూహిక జాతీయ గీతాలాపన' జరిపించాలి. ఇందుకు పోలీసు శాఖ బాధ్యత వహించాలని డీజీపీ మహేందర్ రెడ్డికి సీఎం సూచన.

స్వాతంత్ర్య సమరం ఇతివృత్తంగా రాష్ట్రవ్యాప్తంగా కవిసమ్మేళనాలను, ముషాయిరాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖ అధికారులకు సీఎం ఆదేశం.

వనమహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలి. ఫ్రీడం పార్కులను ఏర్పాటు చేయాలి.

యువతీ, యువకులు క్రీడాకారులు ఇతర వర్గాల భాగస్వామ్యంతో ఫ్రీడం 2కె రన్ నిర్వహించాలి.

స్వాతంత్ర్య స్ఫూర్తిని రగలించే విధంగా బెలూన్ల ప్రదర్శన.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో రక్తదాన శిబిరాలను నిర్వహించాలి.

దవాఖానాల్లో, అనాథ శరణాలయాల్లో, జైళ్లల్లో, వృద్ధాశ్రమాలల్లో పండ్లు స్వీట్లు పంచాలి

వజ్రోత్సవాల సందర్భంగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించాలి. దాంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జిల్లాపరిషత్, మున్సిపల్ సహా ప్రజల చేత ఎన్నిక కాబడిన అన్ని రకాల లోకల్ బాడీలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సీఎం నిర్ణయించారు.

ఈ వజ్రోత్సవ సమాశాల్లో స్వాతంత్ర్య పోరాట వీరులకు ఘన నివాళులు అర్పించాలని సీఎం నిర్ణయించారు.

వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 15 ఆగస్టుకు ముందురోజు 14న తాలుకా, జిల్లా కేంద్రాల్లో, హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా బాణాసంచా కార్యక్రమాలను నిర్వహించాలి.

జిల్లా స్థాయిలో ఇంచార్జి మంత్రి అధ్యక్షులుగా కలెక్టరు, కన్వీనర్ గా వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ప్రత్యేక నిర్వహణ కమిటీలు వేయాలని సీఎం నిర్ణయించారు.

దేశస్థాయిలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ గాయకులు, సంగీత విద్వాంసులతో ప్రత్యేక సంగీత విభావరిని నిర్వహించాలి.

సమాజంలోని అట్టడుగు వర్గాలను నిరాదరణకు గురైన వర్గాలను గుర్తించి ఆదుకోవడం కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని సీఎం అన్నారు.

జిల్లాకొక ఉత్తమ గ్రామ పంచాయతీని, మున్సిపాలిటీని, పాఠశాల, ఉత్తమ రైతు డాక్టర్, ఇంజినీరు, పోలీస్ అధికారి, తదితర ఉద్యోగులు, కళాకారుడు, గాయకుడు, కవిని గుర్తించి సత్కరించాలని సీఎం నిర్ణయించారు.

రవీంద్రభారతిలో 15రోజుల పాటు స్వాతంత్ర్య సమర స్ఫూర్తి ఉట్టిపడే విధంగా ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.

## టీఆర్ఎస్‌కు బిగ్ షాక్!!

**మొదటిపేజీ తరువాయి..**

ఎర్రబెల్లి దయాకర్ రావు తమ్ముడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు రేపు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పబోతున్నారు. టీఆర్ఎస్కు రాజీనామా చేసిన అనంతరం వరంగల్లో తన ముఖ్య అనుచరులతో సమావేశం కాబోతున్నారు ఎర్రబెల్లి ప్రదీప్ రావు . ఇప్పటికిప్పుడు ఏ పార్టీలో చేరాలనే దానిపై ఆయన ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. అయితే గతంలో ప్రజారాజ్యం పార్టీ తరపున ఎమ్మెల్యే పదవికి పోటీ చేసిన ప్రదీప్ రావు.. ఎప్పటికైనా ఎమ్మెల్యేగా కావాలని పట్టుదలగా ఉన్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్ తరపున తనకు పోటీ చేసే అవకాశం లభించదనే నిర్ణయానికి వచ్చిన ప్రదీప్ రావు.. తనకు అవకాశం ఉన్న పార్టీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. టీఆర్ఎస్ తరపున తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రావడం కష్టమే అనే భావనలో ఉన్నారు. అందుకే తనకు ఆ అవకాశం ఇచ్చే పార్టీలో చేరాలని ఆయన అనుకుంటున్నారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఎర్రబెల్లి ప్రదీప్ రావు భావిస్తున్నారు. ఇక్కడి నుంచి కాంగ్రెస్ తరపున కొండా సురేఖ లేదా రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుల్లో ఒకరైన టీడీపీ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది. కాబట్టి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. ఇక్కడి నుంచి పోటీ చేసే అవకాశం రావడం కష్టమే. ఇక ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు బీజేపీ తరపున బలమైన అభ్యర్థి లేరనే వాదన ఉంది. దీంతో ఎర్రబెల్లి ప్రదీప్ రావు బీజేపీలో చేరిన వరంగల్ ఈస్ట్ నుంచి పోటీ చేసే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ యాదాద్రి నుంచి భద్రకాళి వరకు పాదయాత్ర చేస్తున్నారు. అయితే వరంగల్కు చేరుకున్న సమయంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే అధికార పార్టీలో ఎమ్మెల్యే టికెట్ల కోసం పోటీ ఎక్కువగా ఉండటంతో.. ఆశావాహులను బుజ్జగించడం వారికి కష్టంగా మారింది. మరోవైపు పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే పనితీరు సరిగ్గా లేని వారికి వచ్చే ఎన్నికల్లో మళ్లీ టికెట్ ఇవ్వకూడదని టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. అయితే సిట్టింగ్‌లను కాదని ఎవరికి టికెట్ ఇస్తారనే విషయాన్ని మాత్రం టీఆర్ఎస్ నాయకత్వం బయటపెట్టడం లేదనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేయాలనే యోచనలో ఉన్న నాయకులు.. తమకు ఆ ఛాన్స్ ఇచ్చే పార్టీ వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఏ పార్టీలోకి వెళ్లి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం దక్కించుకుంటారన్నది చెప్పడం ప్రస్తుతం సస్పెన్సే.

# అల్‌ఖైదా అగ్రనేత అల్ జవహరి హతం

**మొదటిపేజీ తరువాయి..**

ఎంత కాలమైనా.. ఎక్కడ దాక్కున్నా మట్టుబెడతామని తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబుల్ లోని షేర్పూర్ ప్రాంతంలో ఓ నివాసంపై వైమానిక దాడి జరిపినట్టు తాలిబన్ లీడర్లలో ఒకరు తెలిపారు. ఈ దాడిని అంతర్జాతీయ నిబంధనల ఉల్లంఘనగా అభివర్ణిస్తూ ఖండించారు. ఈజిప్ట్ సర్జన్ గా ఉన్న అల్-జవహరీ .. నేడు ప్రపంచంలోనే మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల్లో ఒకరిగా మారాడు. 2001 సెప్టెంబర్ 11న అమెరికాపై జరిపిన ఉగ్రదాడుల్లో దాదాపు 3 వేల మంది చనిపోగా.. ఈ దాడికి పాల్పడిన ప్రధాన సూత్రధారుల్లో ఒకరిగా జవహరీని అమెరికా గుర్తించింది. ఇక అప్పట్నుంచి వరల్డ్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల్లో జవహరీ పరారీలోనే ఉన్నాడు. ఒసామా బిన్ లాడెన్ ను అమెరికా దళాలు 2011లో హతమార్చిన తర్వాత జవహరీ అల్-ఖైదా పగ్గాలు చేపట్టాడు. అంతేకాదు జవహరీపై 25 మిలియన్ డాలర్ల రివార్డును కూడా అమెరికా ఇంతకుముందే ప్రకటించింది. అల్- జవహరీ ని మట్టుబెట్టడంపై తాలిబన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని ఖండిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని, ఇది అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించినట్టేనని ఆరోపించారు. తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా అమెరికా ఈ దాడి చేసిందన్న తాలిబన్లు.. యూఎస్ దళాల ఉపసంహారణ పై 2020 ఒప్పందాన్ని పరిగణలోకి తీసుకోలేదని మండిపడ్డారు. జవహరీ కోసం అగ్రరాజ్యం 21 ఏళ్లుగా ఎందుకు గాలిస్తోంది. అమెరికన్లే లక్ష్యంగా దశాబ్దాలుగా జరుగుతున్న అనేక దాడులకు సూత్రధారి. అతడు ఎప్పటికీ ఈ లోకంలో లేకుండా చేసే లక్షిత దాడికి నేను ఆదేశాలు ఇచ్చా. ఇప్పుడు న్యాయం జరిగింది. ఆ ఉగ్రవాద నాయకుడు ఇక లేడు. ఆ కిరాతక హంతకుడికి ప్రపంచ ప్రజలెవరూ ఇక భయపడాల్సిన పని లేదు. మా ప్రజలకు ముప్పు కలిగించే వారు ఎంతకాలం, ఎక్కడ దాక్కున్నా.. వారి అంతుచూస్తామన్నది సుస్పష్టం అని జో బైడెన్ ప్రకటించారు.

## మిశ్రాను కొనసాగించడం తప్పనిసరి

**సీబీఐ, ఈడీల చీఫ్‌ల పదవీకాలం పొడిగింపుపై విచారణ**
**కేంద్రానికి సుప్రీం నోటీసులు అందజేత**
**పదిరోజులకు విచారణ వాయిదా**

న్యూఢిల్లీ,అగస్టు2: కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇడి చీఫ్‌ల పదవీ కాలాన్ని ఐదేళ్ళకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారణకు చేపట్టింది. ఈ పిటిషన్లపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తిజస్టిస్ ఎన్‌వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం తదుపరి విచారణను 10 రోజులకు వాయిదా వేసింది. సీబీఐ, ఈడీ చీఫ్‌ల పదవీ కాలాన్ని ఐదేళ్ళకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం 2021 నవంబరు 15న ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ యాక్ట్, ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌లను సవరించింది. సీబీఐ, ఈడీ చీఫ్‌ల నియామకాల నిబంధనలను సవరించింది. ఈడీ డైరెక్టర్ నియామకం, పదవీ కాలాలకు వర్తించే సీవీసీ చట్టంలోని సెక్షన్ 25ను సవరించింది. కాంగ్రెస్ నేత రణదీప్ సింగ్ సుర్జీవాలా, టీఎంసీ నేతలు మహువా మొయిత్రా, సాకేత్ గోఖలే తదితరులు ఈ ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. 1984 బ్యాచ్ ఇండియన్ రెవిన్యూ సర్వీస్ అధికారి సంజయ్ కుమార్ మిశ్రాను నిర్ణీత రెండేళ్ళ పదవీ కాలానికి ఈడీ డైరెక్టర్‌గా 2018 నవంబరులో నియమించారని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆయన పదవీ కాలాన్ని 2021 నవంబరు వరకు పొడిగించారని తెలిపారు. ఈ పొడిగింపును కామన్ కాజ్ అనే ఎన్జీవో సుప్రీంకోర్టులో సవాలు చేసిందన్నారు. ఇప్పుడు ఆయన పదవీ కాలాన్ని పొడిగించే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ సవరణలను చేపట్టిందని ఆరోపించారు. సుర్జీవాలా తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. ఈడీ కేవలం మనీలాండరింగ్ నిరోధక చట్టంప్రకారం నేరాలను మాత్రమే కాకుండా విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం ప్రకారం నేరాలను కూడా దర్యాప్తు చేస్తుందన్నారు. సీబీఐ డైరెక్టర్, ఈడీ డైరెక్టర్ నియామక విధానాలు వేర్వేరుగా ఉంటాయన్నారు. సీవీసీ చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం ఈడీ డైరెక్టర్‌ను నియమిస్తారన్నారు. చీఫ్ విజిలెన్స్ కమిషనర్, విజిలెన్స్ కమిషనర్లు, బ్యూరోక్రాట్లతో కూడిన కమిటీ ఈడీ డైరెక్టర్‌ను నియమిస్తుందని తెలిపారు. ఈ కమిటీ ప్రతినిధులంతా బ్యూరోక్రాట్లే కాబట్టి ఈడీ డైరెక్టర్‌ను ఎవరు నియమిస్తున్నారనే అంశాన్ని లోతుగా పరిశీలించడం చాలా ముఖ్యమని తెలిపారు. మిశ్రా పదవీ కాలాన్ని ఇక పొడిగించరాదని సుప్రీంకోర్టు సెప్టెంబరు 8న ఆదేశించింది. పొడిగించిన పదవీ కాలం 2021 నవంబరుతో ముగిసిపోతోంది కాబట్టి ప్రస్తుతానికి దానిలో జోక్యం చేసుకోబోనని తెలిపింది. ఈ ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని, ఈడీ, సీబీఐ డైరెక్టర్ల పదవీ కాలాన్ని ఐదేళ్ళకు పొడిగిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని పిటిషనర్లు ఆరోపించారు. కామన్ కాజ్ దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ, కొన్ని నేరాలపై దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నందువల్ల మిశ్రాను కొనసాగించడం తప్పనిసరి అని తెలిపింది.



అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు నిర్మల రాములు తల్లి సోమక్క మృతి. కుటుంబాన్ని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

## చిన్నారుల దత్తత

**హన్మకొండ ఆగస్టు 02 (ప్రజా మంటలు):** తెలంగాణ ప్రభుత్వం శిశు గృహ జిల్లా బాలల సంరక్షణ ప్రత్యేక విభాగంలో విదేశాల నుండి వచ్చిన కుటుంబం ఈ రోజు




చిన్నారులను దత్తత తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పశ్చిమ నియోజక వర్గ (ఎంఎల్ఏ ) దాస్యం వినయభాస్కర్ మరియు కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్రాజ్ యాదవ్, బల్దియా మేయర్ గుండు సుధారాణి, 8వ డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మి కుమారి, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి శ్రావణ్ కుమార్ మరియు 8వ డివిజన్ కార్యదర్శి ఇప్ప రాకేష్ , అనిషెట్టి సందీప్, సాధు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వైద్యులు

**బారులు తీరి, అసహనం వ్యక్తం చేస్తున్న రోగులు**

**హుస్నాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించకపోవడం కొట్టొచ్చినట్లు





కనిపిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో 9 మంది వైద్యులు ఉన్న మంగళవారం ఉదయం 11:00 గంటల వరకు ఏ ఒక్క వైద్యుడు కూడా సమయానికి రాకపోవడంతో రోగులు అసహనం వ్యక్తం చేస్తున్న తీరు మనకు కళ్లకు కట్టినట్లు కనబడుతుంది. దీంతో వైద్యం కోసం వచ్చిన రోగులు బారులు తీరారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు మరియు సిబ్బంది తీరు మారకపోవడంతో ఎప్పటికీ ఇదే తంతుగా కొనసాగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఈ విధంగా జరగడం గమనార్హం. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల తీరు పట్ల రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు చొరవ తీసుకుని వైద్యుల పట్ల చర్యలు తీసుకోవాలని రోగులు కోరారు.

## గోదావరి పవిత్ర జలాలతో వీరభద్రుడికి జలాభిషేకం

**గౌరవెల్లి ట్రయల్ రన్ విజయవంతం**
**జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్**

**భీమదేవరపల్లి ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజక వర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ ఫలాలు అందరికీ అందించే లక్ష్యం దిశగా ఎమ్మెల్యే సతీష్ బాబు కృషి చేసి గోదావరి జలాలను గౌరవెల్లి ప్రాజెక్ట్ కు తరలించి ట్రాయల్ రన్ విజయవంతం చేశారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల వరప్రదాయిని "గౌరవెల్లి ప్రాజెక్టు" ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా "గోదావరి జలాలతో" శ్రీ వీరభద్ర స్వామి వారి పాదాలకు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్ మాట్లాడుతూ%ొా%. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్





నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి నీరు అందిస్తామని, ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం కేసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జెడ్పీటీసీ వంగ రవి, వైస్ ఎంపీపీ మాడుగుల ఏఁజా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, కొత్తకొండ ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, తెరాస మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, కొత్తకొండ గ్రామ సర్పంచ్ దూడల ప్రమీలా సంపత్, ఎంపీటీసీ యటపోలు రాజమణి శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.

# హుస్నాబాద్ లో యదేచ్ఛగా మెడికల్ దందా...!

- నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల నిర్వహణ
- పడకేసిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ విభాగం

**హుస్నాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు):** సామాన్యుడి బతుకు దినదినగండంగా మారుతున్నది. పెరిగిన ధరలతో ఇప్పటికే విలవిలలాడుతున్న ప్రజలను మందుల పేరుతోనూ మెడికల్ మాఫియా దోపిడీకి గురి చేస్తున్నది. ఒకవైపు జనరిక్ మందులనే రాయాలనే ప్రభుత్వ నిబంధనలున్నా వాటి అమలు, పర్యవేక్షణ అంతంత మాత్రమే. ఎక్కడైనా జనరిక్ మందులు రాసినా అందులోనూ తక్కువ ధరకు వచ్చే మందులు లేవంటూ మెడికల్ షాపుల్లో సమాధానం. రోగాల బారిన పడినవారు అందుబాటులో ఉన్న మందులను ఎంత ధరకైనా కొనాల్సిన అవసరాన్ని షాపుల యజమానులు తెలివిగా సొమ్ము చేసుకుంటున్నారు. మందుల ఉత్పత్తి, సరఫరా, నిల్వపై పారదర్శకమైన సమాచారం లేకపోవడంతో మెడికల్ షాపుల యజమానుల అబద్ధాలను సామాన్యులు నిలదీయలేని పరిస్థితి. హుస్నాబాద్ పట్టణంలో పదుల సంఖ్యలో మెడికల్ షాపులు ఉన్న పర్మిషన్లు ఒకరి పేరుతో నిర్వహణ బాధ్యతలు మరొకరితో చేపడుతూ పేద ప్రజలను దండుకుంటున్నారు. గ్రామ గ్రామాన తిరిగేటువంటి ఆర్ఎంపీలు రాసి ఇచ్చిన మందులను వారికి నచ్చిన మెడికల్ దుకాణాలలోనే తీసుకోని కమిషన్ల రూపంలో దండుకుంటున్నారు. ఇటీవల కొన్ని మందుల ధరలను పెంచుతూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ మందులకు సంబంధించి ఉన్న పాత స్టాక్ను పాత ఎంఆర్పీ ధరలకే అమ్మాల్సి ఉంటుంది. ఇక్కడే మెడికల్ షాపుల యజమానులు దోపిడికి తెరలేపారు. పాత స్టాక్ ఉన్నప్పటికీ లేదంటూ సమాధానమిస్తున్నారు. అయితే గతంలో మెడికల్ షాపులు నిరుద్యోగులకు స్వయం ఉపాధిగా ఉన్న సమయంలో ఒక చోట దొరకకపోయినా మరో చోట లభిస్తాయన్న భరోసా ఉండేది. కానీ ఔషధాల అమ్మకాల రంగంలోకి కార్పొరేట్ వర్గాలు రంగప్రవేశం చేసిన ప్రస్తుత తరుణంలో ఈ దోపిడీకి అడ్డూఅదుపు లేకుండా పోయింది. పాత స్టాక్ ఉన్నా కూడా కొత్త స్టాక్ ను రిఫర్ చేస్తూ అధికంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నప్పటికీ అధికారులలో చలనం మాత్రం లేకుండా పోయింది.

**డ్రగ్ ఇన్స్పెక్టర్ల తనిఖీలు శూన్యం:**

ఇంత జరుగుతున్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు చోద్యం చూస్తున్నారే తప్ప కట్టడి చేయలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. అడపాదడపా జరిగే దాడులే తప్ప పటిష్టమైన చర్యలు తీసుకుంటే తప్ప మెడికల్ మోసాల నుంచి ప్రజలను కాపాడలేరని పలువురు ఈ సందర్భంగా సూచిస్తున్నారు. మామూళ్ల మత్తులో డ్రగ్ ఇన్స్పెక్టర్లు పట్టించుకోవటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం మెడికల్ షాపులను తనిఖీ చేయాల్సిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఏడాదికి ఒక్కసారి కూడా



తనిఖీ చేయటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మామూళ్లు అందుతున్నందునే అక్రమాలకు పాల్పడుతున్న మెడికల్ షాపుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**నియంత్రణ లేకపోతే అనర్థాలే:**

మెడికల్ షాపులపై నియంత్రణ లేకుండా పోతోంది. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే కౌంటర్ సేల్స్ యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మందులు అమ్మేవారికి ఎలాంటి ఫార్మాసీ క్వాలిఫికేషన్ కాని, ఔషధాలపై కనీస అవగాహన ఉండటం లేదు. ప్రిస్క్రిప్షన్లో బ్రాండెడ్ మందులనే వైద్యుడు రాసినా%ొా% ఆ పేరుతో తమ వద్ద ఉన్న మందులనే రోగులకు మెడికల్ షాపుల యజమానులు అంటగడుతున్నారు. దీంతో రోగులకు వ్యాధులు త్వరగా తగ్గటం లేదు. వ్యాధి తీవ్రత ముదిరి ప్రాణాలకే ప్రమాదమేర్పడుతోంది. ఈ వ్యవహారంపై ఔషధ నియంత్రణశాఖ నియంత్రణ అనేది ఎంతో అవసరం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో వైభవంగా నాగుల పంచమి వేడుకలు

**బారులు తీరిన భక్తులు**



**ధర్మపురి ఆగస్టు 02 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో శ్రావణ శుద్ధ పంచమి (నాగుల పంచమి) పర్వ దినాన్ని పురస్కరించు కుని వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. క్షేత్ర పరంపరానుగత ఆచరణలో భాగంగా వివిధ ప్రదేశాలలో నాగదేవతలను, ఇష్ట కామ్య సాఫల్యానికై పూజించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధమైన శ్రీరామలింగేశ్వర ఆలయంలో దేవస్థానం ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేశ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, దేవళ్ల విశ్వనాథ శర్మల ఆచార్యత్వం లో, ప్రతిష్ఠిత నాగదేవతకు, నంది విగ్రహ సమీపస్థ నాగ దేవతకు ఆవుపాలతో అభిషేకించి, సర్పసూక్త యుక్త నాగదేవతా శోడషోపచార పూజలు అభిషేక, హారతి, మంత్ర పుష్పాలు సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని నంది విగ్రహ కూడలి వద్ద ప్రతిష్ఠిత మైన, 1979లో ధర్మపురి దానకర్తులు కొరిడె సదాశివ శర్మ దంపతులచే పునరుద్ధరింప బడిన నాగేశ్వరాలయంలో ప్రధానార్చకులు కొరిడె రఘునాథ శర్మ ఆధ్వర్యంలో వేదవిదులు ప్రత్యేక పూజాదులను నిర్వహించారు. వివిధ వాడలలోగల శివ పంచాయతనాలలో, నిరాహార యుక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో నిర్మల మనస్కులైన, నూతన



వస్త్ర ధారిణులైన ముత్తయిదువలు అకాల మృత్యు నివారణార్ధం, సంతానార్థం మరియు సంతాన క్షేమార్ధం భక్తి శ్రద్ధలతో పూజలు జరిపి, ప్రత్యేక ప్రార్ధనలు గావించి, చలిమిడి, వడ పప్పు, నువ్వుల పిండి, పండ్లు, పాలు ఆది నైవేద్యాలను సమర్పించు కున్నారు. క్షేత్ర శివారులలోగల అక్కపెల్లి రాజేశ్వర ఆలయ సమీప పుట్టలలో పాలు పోసి, నాగదేవతలకు కైమోడ్పు లిడి ప్రార్ధనలు చేశారు. అలాగే క్షేత్ర సమీపస్థ శ్రీ అక్కపెల్లి రాజేశ్వరాలయంలో నాగుల పంచమి వేడుకలలో భాగంగా, దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు జన్మంచి శ్రీనివాస్, బూస ప్రవీణ్ కుమార్ లు ప్రత్యేక పూజలు గావించారు. మహిళలు వాహనాలలో, కాలినడకన వెళ్లి పుట్టలో పాలు పోసుకుని, నాగదేవతకు ప్రార్ధనలు జరిపారు.

**జగిత్యాల లో....**

జగిత్యాల శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో, అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీమడలేశ్వర స్వామి ఆలయంలో మహిళలు తయారు చేసిన నైవేద్యంతోపాటు, పాలు తీసుకుని రాగిచెట్టుకు ఉన్న నాగేంద్రుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్, చింత కింది రవి చందు, భోగ రాజు, గుండేటి స్వరాజ్య లక్ష్మి, బొద్దున రాజేష్, చెట్ పల్లి గణేష్, కటుకం అమర్నాథ్, కొక్కుల రాజేష్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో.....**

హుస్నాబాద్ లోని నాగుల గుడిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

**చిగురుమామిడి లో.....**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ హుమేష్ స్వామి ఆధ్వర్యంలో నాగుల చవితి కార్యక్రమానికి సిద్దిపేట, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై నాగుల చవితి వేడుకల్లో పాల్గొని, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి 5,000 వేలు పెనుకుల తిరుపతి అందజేశారు. పన్యాల భూపతిరెడ్డి, మీడివెల్లి వెంకటయ్య, వేణు,



మోహన్ రెడ్డి, ముక్కెర సదానందం, తేరాల సత్యనారాయణ, పన్యాల రాజిరెడ్డి, తేరాల అమర్ పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణ దీక్షలకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్

**జనగామ ఆగస్టు 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం ఎం.అర్. పి.ఎస్, ఎం.ఎస్. పి. జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య అధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్ష కు మంగళవారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు జక్కుల వేణుమాధవ్ మాట్లాడుతూ.... ఎస్సీ కులాలను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా విభజించి, ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్ కోటాను పంచాలనే డిమాండ్తో ముందుకు వచ్చిందని, ఎంఆర్పీఎస్ చేస్తున్న రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి.మాజిద్, మైనార్టీ సెల్ నాయకులు జాఫర్ షరీఫ్ జనగామ



పట్టణ నాయకులు మోర్తల ప్రభాకర్, 14వ వార్డు అధ్యక్షుడు సుల్తాన్ గోవిందారెడ్డి, పొన్నాల యువసేన జనగామ పట్టణ అధ్యక్షుడు కందుల రాజు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఎం.డి. ఫయాజ్, సౌద మహేష్, భిక్షపతి, బెజడి హరీష్, కసాని విజయ్ ఉన్నారు.



జనగామ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో మంగళవారం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సాదిక్ పౌండేషన్, జనగామ చైర్మన్ సాదిక్ అలీ

## 12వ రోజులుగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ నిరసన దీక్షలు

**లింగాలఘనపురం ఆగస్టు 02 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల




వర్గీకరణ చట్టబద్ధతకు పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదింప చేయాలనీ డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారంతో 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు ఎం.ఎస్.పి. మండల నాయకులు అంతగళ్ల మధు మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎం.ఎస్. పి. స్టేషన్ ఘనపురం నియోజకవర్గం ఇంచార్జి సందేన రవీందర్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.ఎఫ్ నేతలు దుర్గి పరశురాములు, కానుగంటి నాగరాజు, శాగ యాదగిరి, బైరపాక యాదగిరి, మడుపు అంజయ్య, ముప్పిడి ప్రశాంత్, నక్క యాదగిరి, తాటికాయల ఐలయ్య, అముడాల యాదయ్య, గట్టగల్ల పవన్ కళ్యాణ్, వేముల పవన్ పాల్గొన్నారు.

## నాలుగో రోజు పారాయణం

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రావణ మాసం సందర్భంగా నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఏకోనవింశతి తమ (19వ) లలితా



సహస్రనామ సామూహిక పారాయణం 4వ రోజుకు సాగింది. మంగళవారం శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక వేదికపై అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులు హాజరై సామూహిక పారాయణం ఉదయం 10.30 నుండి 11.30 వరకు సాయంత్రం 6.30 గం" నుండి 7.30 వరకు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో సాంబయ్య శర్మ, శ్రీ గీత సత్సాంగ్ సభ్యులు, నవ దుర్గ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం అందించాలి

**జనగామ ఆగస్టు 02 (ప్రజామంటలు):** యువజన బీసీ సంక్షేమ



సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా బీసీ వెల్ఫేర్ సంక్షేమ అధికారి రవీందర్ కి సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందే విధంగా ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పిట్టల సురేష్, ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్ మాట్లాడుతూ.... విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలం అవుతుందని, వెంటనే కనీస మౌలిక వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా బీసీ వెల్ఫేర్ సంక్షేమ అధికారి రవీందర్ మాట్లాడుతూ వార్డెన్ లను ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నామని, ప్రత్యేకంగా ఒక డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మంగళంపల్లి రాజు, పిట్టల సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ పాల్గొన్నారు.



లింగాల ఘనపురం మండలం కుందారంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పాల సెంటర్ వద్ద పశువులకు జబ్బ వాపు, గుండె జబ్బు నివారణ టీకాలు వేశారు. పాల్గొన్న సర్పంచ్ చాడ సుగుణ, పాలకేంద్రం చైర్మన్ బత్తుల భిక్షపతి, డైరెక్టర్ రేసు ఉప్పలయ్య, డాక్టర్ వీరస్వామి, వేతన కార్యదర్శి సురిగిళ్ళ భాస్కర్.

# దర్యాప్తు సంస్థలంటే భయమెందుకో..?

ఇడి,సిబిఐ దాడులతో బెదిరిస్తున్నారని ఈ మధ్య తరచుగా విపక్ష నేతలు మోడీపై విరుచుకు పడుతున్నారు. వీటిని అడ్డం పెట్టుకుని రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నారని మండిపడుతున్నారు. రాజకీయ కక్ష సాధింపులకు మాత్రమే కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయని అంటున్నారు. అయినా మేం భయపడేది లేదని హెచ్చరిస్తున్నారు. నిజానికి దర్యాప్తు సంస్థలకు ఎందుకు భయపడాలి. తప్పు చేయనప్పుడు ఎందుకు బెదరాలి. మనదగ్గర కోర్టులు కూడా ప్రజలకు అండగా నిలుస్తున్నాయి. ఎక్కడో ఒక దగ్గర అవినీతి కార్యకలాపాలు లేకుండా నేతలు లేరు. అలాంటి వారు మాత్రమే భయపడాలి. కానీ అవినీతిలో కూరుకు పోయి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే దర్యాప్తు సంస్థలపై మండిపడుతున్నారు. మోడీని రాజకీయంగా ఎదుర్కోలేని వారు మాట్లాడుతున్న పిరికి మాటలుగా వీటిని పరిగణించాలి. రాజకీయంగా మోడీ తప్పులను ఎండగట్టాల్సిందే. వాటిని ఎండగట్టే ముందుకు తాము ఎంత సచ్చీలురమో ఆత్మపరిశీలనచేసుకోవాలి. ఇటీవల బెంగాల్ సిఎం ఒంటి కాలుతో లేచి మోడీని దుయ్యబడుతూ పోయారు. కానీ పార్థా ఛటర్జీ అక్రమంగా డబ్బులతో దొరికాక గమ్మున ఉన్నారు. బెంగాల్లో అవినీతిపై వస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పేందుకు మమత ఏనాడు సాహసించ లేదు. ఇలా బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ, ఎపి, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అవినీతి ఆరోపణలు పుంఖానుపుంఖాలుగా వస్తున్నాయి. స్థానిక ప్రజలు గళమెత్తినా పట్టింపు లేదు. ఏవరేం చేస్తారులే అన్న ధీమాలో అవినీతి నేతలు ఉన్నారు. వీరంతా ఇడి కేసులపై కేంద్రాన్ని నిలదీస్తున్నారు. మోడీని ప్రశ్నిస్తున్నారు. మోడీని ప్రశ్నించే ముందు తమ రాజకీయ అవినీతిపై చర్చకు, విచారణకు సిద్ధం కావాలి. విపక్ష సిఎంలు, రాజకీయనేతలు ఇప్పుడు ప్రధానమంత్రి మోదీని శత్రువుగా ప్రకటించుకున్నారు. దేశ రాజకీయాలలో ప్రస్తుతం నరేంద్ర మోదీని ఎదిరించి నిలబడగలిగిన నాయకుడు లేదా నాయకురాలు కనిపించడం లేదు. మూడేళ్ల క్రితం ప్రధానికి వ్యతిరేకంగా కాలికి గజ్జె కట్టుకొని దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతిపక్షాలను ఒకే వేదిక మీదకు తెచ్చిన చంద్రబాబు నాయుడు 2019 ఎన్నికల్లో చతికిలబడ్డారు. ఎన్నికల వరకు నరేంద్ర మోదీపై కాలు దువ్విన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఇప్పుడు అస్త్రసన్యాసం చేశారు. దీనికితోడు ఇటీవల మంత్రి పార్థా ఛటర్జీ వ్యవహారం దేశమంతా తెల్లబోయేలా చేసింది. ఇకపోతే తన మంత్రివర్గ సహచరుడిని హవాలా కుంభకోణంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ కూడా మౌనాన్ని ఆశ్రయించారు. దీనికి వీరు సమాధానం చెప్పరు. వివరణ ఇవ్వరు. దాడులను మాత్రం వ్యతిరేకిస్తారు. మరి వీరిని నిలదీయాల్సింది ఎవరు. అధికార పగ్గాలు చేపట్టగానే అవినీతి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారు. లక్షల కోట్లు వెనకేసుకోవడం ఎలా అన్న ఆలోచనలో కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహారాష్ట్ర లో ఉద్ధవ్ థాక్రే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్సీపి మంత్రులు అవినీతి బట్టబయలు అయ్యింది. అందుకే కేంద్రాన్ని ధిక్కరించిన ఉద్ధవ్ థాక్రేకు ఎటువంటి పరాభవం మిగిలిందో చూశాం. తండ్రి బాల్ థాక్రే ఏర్పాటు చేసిన శివసేన పార్టీ కూడా ఆయనకు దక్కని పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. మరాఠా నాయకుడు శరద్ పవార్ కూడా ఈడీ విచారణను ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అగ్రనాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రోజుల తరబడి ఈడీ విచారణకు హాజరు కావాల్సి వచ్చింది. వీరంతా తప్పు చేయకపోతే కోర్టుల్లో సవాల్ చేయవచ్చు. మోడీని నిలదీయవచ్చు. కానీ అలా చేయకుండా మొత్తంగా ఇడి,సిబిఐ దర్యాప్తులను వ్యతిరేకించడం కేవలం




అవినీతిని కప్పుపుచ్చుకోవడం తప్ప మరోటి కాదు. ఇకపోతే తమకు వ్యతిరేకంగా ధిక్కార స్వరం వినిపించే నాయకులను ఎలా దారిలోకి తెచ్చుకోవాలో నరేంద్ర మోదీ,అమిత్ షాలకు తెలిసి నంతగా మరెవరికీ తెలియదంటే అతిశయోక్తి కాదేమో. అయితే వారు అనుకున్నంత మాత్రాన కేసులో బలం లేకుంటే..అవినీతి మరకలు అంటకుంటే వారు కూడా ఏమీ చేయలేరు. ఇప్పుడు మోడీకి వ్యతిరేకంఆ తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా గళమెత్తారు. అన్ని పార్టీల నేతలతో మంతనాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధానిని ఎదిరించడం ద్వారా జాతీయ రాజకీయాలలో తన సత్తా నిరూపించుకోవాలని కేసీఆర్ పట్టుదలతో ఉన్నారు. ఆయనకు పికె లాంటి వారు అండగా ఉన్నారు. మోడీపై పోరాడడం, ప్రత్యమ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటుచేయాలనుకోవడం మంచిదే. కానీ తెలంగాణలో చేస్తున్నదేమిటో ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఇక్కడి ప్రజలకు ఆశలు కల్పించి చేసిందేమిటన్నది ఆలోచన చేయాలి. నరేంద్ర మోదీ ఆలోచనలు, విధానాలపై ఎవరికీ పెద్దగా ఆశలు లేవు. ఆయనను దేశ ద్ధారకుడిగా ఎవరూ భ్రమించడం లేదు. అయితే గతంలో పాలించిన నేతలతో పోలిస్తే ఆయనే బెటర్ అన్న రీతిలో ప్రజలు ఉన్నారు. ఎటువంటి అభిప్రాయాలు ఉన్నప్పటికీ ఆయన ఇప్పుడు దేశ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా ఉన్నారు. మోదీ, షాల వ్యూహాలను తట్టుకొని నిలబడటం ఆషామాషీ వ్యవహారం కాదు. పశ్చిమ బెంగాల్లో పార్థా చటర్జీ అనే మంత్రి కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదిస్తున్నారని తెలుసుకొని, దాడులు చేసి 50 కోట్ల వరకు నగదు పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను తక్కువ అంచనా వేయకూడదు. ప్రధాని మోదీ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని అనడం ఎంతవరకు సబబో ఆలోచించాలి. కేసీఆర్ వంటి వారు విమర్శించ వచ్చు గానీ, అవకాశం వచ్చినప్పుడు రాజకీయ నాయకులు అందరూ ఇదే పని చేస్తుంటారు. దర్యాప్తు సంస్థలను తమకు అనుకూలంగా మార్చుకుంటారు. ఒకప్పుడు ఇందిరాగాంధీ హయాంలో ఇటువంటి పరిస్థితి ఉండేది. ఇందిర కంటే మోదీ రెండాకులు ఎక్కువే చదివారు. నిర్దేశించుకున్న టార్గెట్లపై ఏజెన్సీలతో మెరుపు దాడులు చేయించడంలో ప్రధానమంత్రి దిట్ట అని చెప్పవచ్చు. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే రూపంలో ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే అధికారానికి గ్రహణం పడుతుందని ఎవరూ ఊహించి ఉండరు. ఉద్ధవ్‌ను దెబ్బతీయడం కోసం ముఖ్యమంత్రిగా పనిచేసిన దేవేంద్ర ఫడ్నవీస్‌ను ఉప ముఖ్యమంత్రిగా ఉండటానికి ఒప్పించడం మామూలు విషయం కాదు. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై మోదీ,షాల దృష్టి పడింది. తెలంగాణను కైవసం చేసుకోవడం ఒక లెక్క కాదు అని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో కెసిఆర్‌పైనా విచారణ జరుగుతుందని బిజెపి హెచ్చరిస్తోంది. ఇడిలతో బెదరించడం కాదని కెసిఆర్ కూడా ప్రతిదాడి చేస్తున్నారు. కానీ ఒకవేళ కెసిఆర్ అవినీతి వ్యవహారాల మరక లేకుండా ఉంటే భయపడాల్సిన పనిలేదు. అవినీతి మరకు లేనంతవరకు విపక్ష సిఎంలు భయపడాల్సిన పనిలేదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.


## అంతా నా మంచికే

(నిన్నటి సంచిక తరువాయి)
ఆ సాయంత్రం పూజలో మరెవరో జంట కూర్చున్నారు. ఆదిలక్ష్మి ని చూసి "మీ ఇంటికి చుట్టాలు వచ్చారా?" అని అడిగాడు ఒకాయన చలపతిరావును.
"ఎవరూ రాలేదండీ.'మా ఆవిడే.." అన్నాడు చలపతి రావు. ఆయన కళ్ళు, నోరూ రెండూ తెరిచాడు.
ఒకావిడ ఎవరో ఆదిలక్ష్మిని అడిగింది " ఆ తెల్ల జుట్టాయన మీ నాన్నగారా?" అని
"కాదండీ ...మావారు."సిగ్గుపడుతూ చెప్పింది ఆదిలక్ష్మి.
మరునాడు ఆదిలక్ష్మి అన్నం తినలేదు.
" ఏమీ?" అని అడిగితే "ఒంట్లో బాగాలేదు." అంది.
"అదేమిటోయ్...నిన్న రాత్రివరకూ బాగానే ఉన్నావుగా." అన్నాడు .
"ఆవిడెవరో మిమ్మల్ని చూపిస్తూ 'మీ నాన్నగారా?" అని అడిగింది. అంతకన్నా అవమానం నాకు ఇంకోటి ఉంటుందా?...రేపటినుంచి నేను కొంప కదిలి ఎక్కడికీరాను. తిండి తినకుండా ఇంకా ముసలిదాన్నయిపోయి "ఆవిడ మీ అమ్మగారా?" అని మిమ్మల్ని అందరూ అడిగేలా చేస్తాను.'అంతా నా ఖర్మ." అని ఏడుస్తూ పడుకుంది. రెండురోజుల ఆ నిరాహార దీక్ష ఫలింప చేస్తూ మూడో రోజు పొద్దున్న "నా తలకు రంగు తగలెయ్యి." అన్నాడు చలపతిరావు .

వేసుకుని స్నానం చేసాకా చూసుకుంటే తనలో ఊహించని మార్పు కనిపించి లోపల మనసు సంతోషపడింది.
"చూసారా? నేను చెప్పానా? శోభన్ బాబులా ఎంతబాగున్నారో?ఇపుడు ఎవత్తైనా నోరెత్తమనండి చెబుతాను." అంది ఆది లక్ష్మి.
నిజంగా మళ్ళీ అపార్టుమెంట్లో ఒక్కరు నోరెత్తలేదు. ఈవయసులో కూడా ఎంత ముచ్చటగా ఉన్నారో..ఉంటే అలా ఉండాలి జంట. అని దాదాపు వయసు మళ్ళిన అన్ని జంటలు అనుకున్నాయి. రెండేళ్లనుంచి జరుగుతోంది ఇదే ప్రహసనం.
ఇంకా బుద్ధిగా రంగు వేయించుకోవడానికి కూర్చుంటుంటే చాలా చిరాగ్గా ఉంటోంది తనకి. ఇక ఈ తలకు రంగు వేషం చాలు. వయసుకు తగ్గట్టుగా ఉండాలి...పెద్దతిరుపతి కార్యక్రమం పెట్టి స్వామికి తలనీలాలు ఇచ్చేస్తే...ఆనాటినుంచి రంగు పూర్తిగా వేయడం మానేస్తే తనకి మనశాంతి కలుగుతుంది. ఈలోగా రేపు ఉదయమే తనకు చెప్పకుండా వెళ్ళి క్షవరం చేయించేసుకోవాలి. ముందు కొంత నల్ల జుట్టు పోతుంది. తిరుపతి వెళ్లేంతవరకు అలా క్షవరం చేయించుకుంటూ ఉంటె ఆ నలుపు రంగు జుట్టు ఇక్కడే పోతుంది. తన తలనొప్పి వదులుతుంది. అనుకుని హాయిగా పడుకున్నాడు చలపతిరావు.

.......

మరునాడు భర్తకు కాఫీకలిపి తీసుకొచ్చిన



ఆదిలక్ష్మికి భర్త హాల్లో కనిపించకపోవడంతో ఇల్లంతా వెతుకుతూనే ఉంది. చల్లగా ఎనిమిది దాటాకా వచ్చాడు చలపతి రావు.

మొగుణ్ణి చూస్తూనే ముందు కెవ్వుమంది. దానికి కారణం చలపతి రావు డిప్ప చుట్టూ మిషన్ తో గొరిగించేసుకున్నట్టు చుట్టూ తెల్లటి తెలుపు జుట్టు కనిపిస్తోంది. నడినెత్తిమీద నల్లటి జుట్టు పొట్టిగా నిలబడి ఉండి బ్లాక్ అండ్ వైట్ సినిమాలా సూపర్ గా ఉంది.
వేడి వేడి కాఫీ పట్టుకొచ్చి అతనికి ఇచ్చేసి అతని చుట్టూ ప్రదక్షిణగా తిరిగింది.
"లేటుగా చేయించుకున్నా లేటెస్టుగా చేయించుకున్నారు. ఈ క్రాఫ్ మన కాలనీలో ఒక్కడికి లేదు. మీరు రేపటినుంచి ట్రెండ్ సెట్టర్ అయిపోతారు." అంది సంతోషపడిపోతూ.
"నీ మొహమూ, నా బందానూ "అని తన తిరుపతి పథకం చెప్పాడు ఆమెకు.
"మీరే చూస్తారుగా?"" సవాలు విసిరింది ఆదిలక్ష్మి.
......
మరునాడు పార్కులో చలపతి రావు అనుసరించిన కుర్రాళ్ళ లేటెస్ట్ ఫ్యాషన్ చూసి ముసలాళ్ళకు దిమ్మ తిరిగింది. తాము కూడా ఆ క్రాఫ్ వేయించుకుంటే ఎలా ఉంటుందా అని చర్చ మొదలెట్టారు. ఇవేవీ పట్టని చలపతిరావు రౌండ్లు వేయసాగాడు.
వాళ్ళల్లో "వెంకట్రావు" అనే ఆర్భాటం ముసలాయన ఉన్నాడు. ఆయన ఆ కాలనీ హెల్త్ క్లబ్ శాఖకు ప్రధాన కార్యదర్శి కూడాను.
తమ సంస్థలో చలపతిరావు ఆరోగ్య రహస్యం...ఆయన ఉత్సాహం..వఅద్దులు ఆ వయసులో అటువంటి లేటెస్ట్ ఫ్యాషన్లు అనుకరిస్తూ హుషారుగా ఉండేలా ఏమేం చెయ్యాలో వారిద్వారా తెలుసుకునే ఒక ప్రసంగ కార్యక్రమం ఏర్పాటుచేసేసి, అతనికి సన్మానం ఏర్పాటు చేయించేసి,కమిటీ అనుమతితో కరపత్రం వేయించేసి నాలుగో రోజు చలపతి రావుకు మొదటి కరపత్రం అందజేసి , మిగతా అందరికీ పంపిణీ చేయించేసాడు.
ముందు నసిగినా సన్మానం ఉండటంతో నోరు కుట్టేసుకున్నాడు చలపతిరావు.
ఆది లక్ష్మి ఆనందానికి అవధులు లేవు. తన పథకం ఇలా రూపాంతరం చెందినందుకు చలపతిరావు ముందు కలత చెందినా, ఆతరువాత మనసు చెప్పడంతో సరిపెట్టేసుకున్నాడు.
ఏమిటో లోకమంతా " వెర్రి వేయి విధాలు – పిచ్చి పలురకాలు"గా తయారయ్యింది. తానూ ఒకందుకు చేస్తే ఆ పని మరి కొందరికి మరో భావనలో తోచినందుకు నవ్వుకున్నాడు. లేకపోతె తనకు సన్మానం ఏమిటి?

నా ఆదిలక్ష్మి ఏం చెప్పినా "అంతా నామంచికే!" అనుకున్నాడు.
ఆ మూడో రోజు ఆ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాలనీ లో ముసలివాళ్ళు అందరూ, యువత ఎంతో ఉత్సాహంగా హాజరయ్యారు.
కొసమెరుపు ఏమిటంటే వారంతా అచ్చంగా " చలపతిరావు " క్రాఫ్ ని అనుసరించి హాజరవ్వడమే!

కొత్తపల్లి ఉదయబాబు.
సికింద్రాబాద్,9441860161

# తండ్రికి తగ్గ తనయుడు సూరి బాలకృష్ణ

ఆగష్టు 3... సూరి బాలకృష్ణ జయంతి

భారత దేశం గర్వించదగిన సాహితీవేత్తలలో సూరి భగవంతం అగ్రభాగాన నిలిచే వారిలో ఒకరు. భారత దేశ రక్షణ శాఖ సలహాదారుగా, దేశ తొలి ప్రధాని నెహ్రూకు శాస్త్రీయ అంతరంగిక సలహాదారుగా పని చేసిన తెలుగు తేజం సూరి భగవంతం భారతరత్న, నోబెల్ పురస్కార గ్రహీత సి.వి. రామన్ శిష్యులు. సత్యసాయి బాబావారికి ఆంతరంగిక శిష్యులు. కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ సైంటిఫిక్ అడ్వైజర్ ఉస్మానియా యూని వర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసర్, లాబ్ డైరెక్టర్, వైస్ చాన్సలర్ డిఫెన్స్ రి సెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ కు డైరెక్టర్ జనరల్ గా ఆయన విశేష సేవలు అందించి గుర్తింపు పొందారు. భూతలం మీద, సముద్ర జలాలమీద, గాలిలో దేశ పోరాట శక్తులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం. చేయటానికి డి.ఆర్.డి.ఓను ఒక సమర్ధ వంతమైన పనిముట్టుగా రూపొందించిన అసమాన ప్రజ్ఞాశాలి భగవంతం. ఆయన కుమారుడే సూరి బాలకఅష్ణ తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు పొందారు. సూరి బాలకఅష్ణ భూ భౌతిక విజ్ఞాన శాస్త్రవేత్త. అసమాన పరిశోధకులు.

సూరి బాలకఅష్ణ 1941 ఆగస్టు 3న గుంటూరులో జన్మించారు. 1952 నుంచి భూ విజ్ఞాన, భూ. భౌతిక శాస్త్రాలలో విశేష పరిశోధనలు జరిపారు. శిలల భౌతిక ధర్మాలు, వాటి భూ విజ్ఞాన లక్షణాలు, భూ జలాన్వేషణ మొదలైన అంశాల మీద పలు పరిశోధనలు నిర్వహించారు. 1953 లో, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం ఎస్ సి సాధించారు. ఉద్యోగిగా తొలుత ఉస్మానియా యూనివర్సిటీలో రీసెర్చి స్కాలర్ గా (1953-54) చేరారు. న్యు ఢిల్లీ లోని నేషనల్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ సైన్సెస్ లో రిసెర్చ్ ఫెలో గా 1954లో చేరారు. 1955లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పి హెచ్ డి. అందుకున్నారు. బాలకఅష్ణ 1956-57 కాలంలో హార్వర్డ్ : యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయల్ రిసెర్చ్ ఫెలోగా గుర్తింపు పొందారు. జపాన్ ప్రభుత్వ గౌరవ పురస్కారం తో పాటు, జపాన్ జియోలాజికల్ సొసైటీ ఫెలోషిప్ నూ అందుకున్నారు.. ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగానికి అధిపతిగా (1961-64) రాణించారు. మధ్య కాలంలో ఇదే విభాగానికి రీడర్ గా (1957-61), శాఖాధిపతిగా (1962) గౌరవ ప్రొఫెసర్గా (1964), అసిస్టెంట్ డైరెక్టర్ గా (1965) వివిధ పదవులను సమర్థ వంతంగా



DR. SURI BALAKRISHNA
(1931 – 1984)

నిర్వహించారు.

ప్రతి శాఖలోనూ తన ప్రతిభను చాటారు. హైదరాబాద్ లోని నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చ్ ఇన్ స్టిట్యూట్కు అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టింగ్ డైరెక్టర్ గా 1979 నుంచి 81 వరకు సేవలందిం చారు. ఇండియన్ జియో ఫిజికల్యూనియన్ కు కార్యదర్శిగా ఉంటూ - ఫెలోషిప్ అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోషిప్ కూడా పొందారు. జియలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ఫౌండర్ ఫెలోగా, ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ అధ్యక్షునిగా కూడా పని చేశారు. పర్వతాలు, శిలల స్థితి స్థాపకత్వం భూ సంబంధ లక్షణాలున్న వాటి అనుబంధాల పైనా పరిశోధించి సాధికారిక పత్రాలు రాశారు. అనేక దేశాలు పర్యటించి ఉపన్యా సాలిచ్చి, అంతర్జాతీయ సదస్సులలో పాల్గని విలువైన 125 ప్రామాణిక పరిశోధనా పత్రాలు సమర్పించారు.

భూ ప్రకంపనాలు, భూ కంపాలు, భూ అయస్కాంత క్షేత్రాలు, గురుత్వాకర్షణ క్షేత్రాలు, వాటి పని తీరులపై సునిశిత పరిశోధన చేసిన పరిశోధనా శ్రేష్ఠులు ఆయన. సూరి బాలకఅష్ణ 1984 సెప్టెంబరు 9 న హైదరాబాదులో గుండెపోటుతో మరణించారు. ఆ పరిపాలనా దక్షత, కార్యకలాపాల సమన్వయ నైపుణ్యం. నాయకత్వ పటిమలతో భూవిజ్ఞాన శాస్త్ర రంగాలలో సాటిలేని మేటి శాస్త్రవేత్తగా రాణించారు. బాలకఅష్ణ శాస్త్రీయ కఅషిఫలితంగా 1967లో కఅష్ణన్ గోల్డ్ మెడల్, 1979 లో ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వారి అవార్డుల గ్రహీతగా నిలిచార 1967 లో కఅష్ణన్ గోల్డ్ మెడల్ 1979 లో ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్ సైన్సెస్ అవార్డ్ పొందారు. భూ విన శాస్త్రంలో సాటిలేని విజ్ఞాన ఖనిగా, పాలనా దక్షునిగా, క్రమ శిక్షణగల నాయకునిగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన మేధావి. సైంటిస్ట్ సూరి రామకఅష్ణ తండ్రి భగవంతంకు తగ్గ తనయుడు అనిపించు కున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

పలుచోట్ల దంచికొట్టిన వాన
ఉదయం కావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

హైదరాబాద్,ఆగస్ట్2 : ఉత్తర, దక్షిణ భారత ప్రాంతాల మధ్య ఏర్పడిన ఉపరితల ద్రోణి కారణంగా రాష్ట్రంలో అక్కడక్కడ భారీ, మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లోను కొన్ని ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. దీంతో రహదారులపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది.
ఖీఉత్తర, దక్షిణ భారత ప్రాంతాల మధ్య 900 మీటర్ల ఎత్తున గాలులతో ఉపరితలద్రోణి ఏర్పడింది. ఇది ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ మీదుగా శ్రీలంక సమీపంలో కోమరీన్ ప్రాంతం వరకూ విస్తరించింది. మరోవైపు తమిళనాడుపై 1500 మీటర్ల ఎత్తున గాలులతో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. రుతుపవనాల కదలికలు సాధారణంగా ఉన్నాయి. దాంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి భారీగా వర్షం పడుతోంది. హైదరాబాద్?లోనూ జోరుగా వాన పడుతోంది. రేపు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. రాజధాని హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచి పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎల్బీ నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్, మూసారాంబాగ్, మలక్‌పేట ప్రాంతాల్లో వరుణుడి రాకతో వాహనదారులు, విద్యార్థులు, ఆఫీస్‌లకు వెళ్లే ఉద్యోగులు తడిసి ముద్దయ్యారు. పలు ప్రాంతాల్లో పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. రాజేంద్రనగర్, అత్తాపూర్, గండిపేట్, శంషాబాద్, శాతంరాయి, శివరాంపల్లి, మణికొండ ప్రాంతాల్లో తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. గత కొన్ని రోజుగా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు ఇంకా ముంపులోనే ఉండగా.. ఇవాళ మరోసారి కురిసిన భారీ వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని పాతబస్తీలోని పలుప్రాంతాల్లో జోరుగా వర్షం కురుస్తోంది. సికింద్రాబాద్, పంజాగుట్ట, గోల్కొండ, మెహదీపట్నం, కార్వాన్, నారాయణగూడ, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వరుణుడు దంచికొట్టాడు. అత్తాపూర్, ఉప్పరపల్లి, హైదర్‌గూడ,ఆదిభట్లలోనూ భారీ వర్షం పడుతోంది. పలుచోట్ల రోడ్లపైకి వర్షపు నీరు ప్రవహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జీహెచ్‌ఎంసీ సహాయక బృందాలు, ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి రహదారులపై చేరిన వర్షం నీటిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా కదులుతుండటం కూడా ట్రాఫిక్ సమస్యకు మరో కారణమైంది. సోమవారం ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకూ పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. మరోమారు మంగళవారం ఉదయం కూడా వర్షం కురిసింది. అత్యధికంగా బంట్వారం(వికారాబాద్ జిల్లా)లో 9.3, హైదరాబాద్‌లోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ వద్ద 8.4, వెస్ట్ మారేడ్‌పల్లిలో 8.1, మధుసూదన్‌నగర్‌లో 6.9, ఉప్పల్ రాజీవ్‌నగర్‌లో 5.9, వరంగల్ జిల్లాలోని పైడిపల్లిలో 6.4, జనగామ జిల్లాలోని అబ్దుల్ నాగారంలో 6.3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నిజామాబాద్‌లో అత్యధికం.. కుంభవృష్టి వర్షాలతో 2022 జులైలో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదయింది. జిల్లాలవారీగా చూస్తే.. నిజామాబాద్‌లో అత్యధికంగా 300 శాతం అదనపు వర్షపాతం నమోదయింది. ఈ జిల్లా సాధారణ వర్షపాతం 252.6 మిల్లీమీటర్ల(మి.మీ.)కు 1011.2 మి.మీ, జగిత్యాలలో 249కి 895.5 మి.మీ.లు కురిసింది. రాష్ట్ర సగటు వర్షపాతం 281.5కి గాను 535.5 మి.మీ.లు కురిసింది. జులైలో ఈ స్థాయి వర్షాలు పడటం అరుదని వాతావరణశాఖ వర్గాలు వివరించాయి. మూడు రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణంకన్నా 5.1 డిగ్రీలు అదనంగా పెరగడంతో ఉక్కపోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం అత్యధికంగా సిరిపురం(ఖమ్మం జిల్లా)లో 39, ఆదివారం రాత్రి అత్యల్పంగా భద్రాచలంలో 27.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉక్కపోతలతో పాటు వ్యవసాయ పనులు జోరందుకోవడంతో రాష్ట్రంలో కరెంటు వినియోగం గణనీయంగా పెరిగింది. గత నెల 29న అత్యధికంగా 12,468 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. రోజూవారీ వినియోగం ఆదివారం రికార్డుస్థాయిలో 217.92 మిలియన్ యూనిట్లు నమోదైంది. జులై 10న కరెంటు వినియోగం కేవలం 123 ఎంయూలుంటే నెలాఖరుకల్లా మరో 94.92 ఎంయూలు అదనంగా పెరగడం గమనార్హం. ఉక్కపోతలతో ఇళ్లతో పాటు పరిశ్రమలు, వ్యవసాయానికి కరెంటు వినియోగం అధికంగా ఉండటం వల్ల డిమాండ్ అనూహ్యంగా పెరుగుతోంది. గతేడాది(2021) జులైలో 31న గరిష్ఠంగా 11,512 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదవగా ఈ ఏడాది జులైలో అంతకన్నా 956 మెగావాట్ల వరకూ డిమాండ్ అదనంగా పెరిగింది. కృష్ణానదికి వరదలు రావడంతో జల విద్యుదుత్పత్తి జులై 31న 29.11 ఎంయూలుకు పెంచారు. జలవిద్యుదుత్పత్తి పెంచడం వల్ల విద్యుత్ డిమాండుకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

# జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతాం

తిరుపతిలో బిజెపి యువ సంఘర్షణ యాత్ర

తిరుపతి,అగస్ట్2 :తిరుపతిలో భారతీయ జనతా యువ మోర్చా యువ సంఘర్షణ యాత్రను బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య ప్రారంభించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికే యాత్ర చేపట్టినట్లు తెలిపారు. యువ సంఘర్షణ యాత్రలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పాల్గొన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా యువ సంఘర్షణ యాత్రను చేపట్టింది. 20 రోజుల పాటు సాగే యాత్ర ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం తేస్తామని బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య చెప్పారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. తిరుపతి నుంచి ప్రారంభమైన యాత్రలో పాల్గొన్న తేజస్వి సూర్య జగన్ ప్రభుత్వానికి అంతం పలుకుతామన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన జగన్.. ఇప్పటివరకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. మూడేళ్లు గడిచినా జగన్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా, అవినీతి రాజ్యమేలుతోందని దుయ్యబట్టారు. భారతదేశంలో ఏ రాష్ట్రానికి మూడు రాజధానులు(బిఠస॥ ఇజూతిబిజీబె) లేవని.. మూడు రాజధానులు అవినీతి కోసం చేసే ప్రయత్నమేనని ఆరోపించారు.÷ూక్షఓజ ÷ఎఇఇఖీఖీంఏజ: ప్రధాని మోదీ పథకాలకు జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టుకుని పబ్బం గడుపుకుంటున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఎద్దేవా చేశారు. ఏపీ దశ, దిశ కోసం యువ సంఘర్షణ యాత్ర చేపట్టామని వెల్లడించారు.



## భారత్ ఖాతాలో మరో బంగారు పతకం

**కామన్వెల్త్ క్రీడల్లో భారత్ ఖాతాలో ఐదో స్వర్ణం**
**టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో జి సత్యన్, హర్మీత్ దేశాయ్ విజయం**

న్యూఢిల్లీ,అగస్టు2: కామన్వెల్త్ క్రీడల్లో భారత్ ఐదో స్వర్ణం సాధించింది. టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో సింగపూర్‌పై భారత్ 3-1తో విజయం సాధించింది. జి సత్యన్, హర్మీత్ దేశాయ్ తమ సింగిల్స్ మ్యాచ్‌లను గెలుపొందారు. అలాగే డబుల్స్ మ్యాచ్‌లోనూ గెలిచారు. దీంతో బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్ 2022లో టేబుల్ టెన్నిస్‌లో భారత్‌కు తొలి పతకం వచ్చింది. ఫైనల్‌లో పురుషుల టీమ్ ఈవెంట్‌లలో భారత్ స్వర్ణ



పతకాన్ని కైవసం చేసుకుంది. ఈవెంట్ ఆద్యంతం అద్భుత ప్రదర్శన చేసిన భారత జట్టు ఫైనల్‌లోనూ శుభారంభం చేసింది. ఇప్పటికే గ్రూప్ దశలో సింగపూర్‌ను 3-0తో ఓడించిన భారత జట్టు ఫైనల్ మ్యాచ్‌లో పూర్తి భిన్నంగా సాగింది. భారత్ తరపున, హర్మీత్ దేశాయ్, జి సత్యన్ జంట తమ డబుల్స్ మ్యాచ్‌ను 3-0తో గెలిచి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించారు. దీని తరువాత, భారతదేశం ఆశలు %జఔ+% చరిత్రలో అత్యంత అనుభవజ్ఞుడైన, అత్యంత విజయవంతమైన భారతీయ పాడ్లర్ అయిన ఆచంట శరత్ కమల్‌పై ఉన్నాయి. సింగిల్స్ మ్యాచ్‌లో గట్టిపోటీని ఎదుర్కొన్నప్పటికీ, 4 గేమ్‌లపాటు జరిగిన మ్యాచ్‌లో ఆచంట 1-3తో ఓడిపోయింది. ఈ మ్యాచ్ 1-1తో సమం కావడంతో రెండో సింగిల్స్‌లో భారత్‌కు బలమైన పునరాగమనం అవసరం అయింది. జి సత్యన్ ఈ మ్యాచ్‌లో మొదటి గేమ్‌లోనే ఓడిపోయాడు. అయినప్పటికీ, అతను పట్టుదలను వదులుకోలేదు. తరువాతి మూడు గేమ్‌లలో తిరిగి వచ్చి 3-1తో మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. భారతదేశం ఆధిక్యాన్ని 2-1కి తీసుకెళ్లాడు. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల 96 కేజీల విభాగంలో భారత్‌కు చెందిన వికాస్ ఠాకూర్ రజతం సాధించాడు. అదే సమయంలో ఐదో రోజు మహిళల లాన్ బాల్స్ ఫైనల్లో టీమిండియా 17-10తో దక్షిణాఫ్రికాను ఓడించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

## సిఏఏ అమలుకు రంగం సిద్ధం

**హోమంత్రి అమిత్‌షాతో సువేందు అధికారి భేటీ**
**కరోనా టీకాల పంపిణీ తరవాత సిఏఏ అమలు**

న్యూఢిల్లీ,అగస్టు2: వివిధ దేశాల నుంచి వచ్చి భారత్‌లో స్థిరపడిన మైనారిటీలకు పౌరసత్వం కల్పించే ఉద్దేశంతో కేంద్రం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం ను దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా కొవిడ్ ప్రికాషనరీ డోస్ డ్రైవ్ పూర్తయ్యాక దీన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా



తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన భాజపా నేత సువేందు అధికారి అమిత్ షాను కలిసిన సందర్భంగా సీఏఏ అమలుపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. షాను కలిసినప్పుడు వ్యాక్సినేషన్ డ్రైవ్ పూర్తయ్యాక కేంద్రం సీఏఏ అమలు చేయనుందని తనతో చెప్పారని సువేందు వెల్లడించారు. ఈ సందర్భంగా 100 మంది తృణమూల్ కాంగ్రెస్ నేతల జాబితాను అమిత్ షాకు ఇచ్చానని, వారి అవినీతిపై విచారణ జరిపించాలని కోరినట్టు చెప్పారు.
అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌కు చెందిన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ, క్రిస్టియన్ వలసదారులకు భారత పౌరసత్వం ఇచ్చే ఉద్దేశంతో కేంద్రం పౌరసత్వ సవరణ చట్టం తీసుకొచ్చింది. 2019 డిసెంబర్ 11న పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. ఆ తర్వాత రోజే ప్రభుత్వం నోటిఫై చేసింది. అయితే, దీనికి సంబంధించిన నిబంధనలు మాత్రం రూపొందించలేదు. దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడం, మరోవైపు కొవిడ్ విజృంభణతో సీఏఏపై చర్చ కొన్నాళ్లుగా పక్కకు పోయింది. తాజాగా సువేందుతో అమిత్ షా భేటీ నేపథ్యంలో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. మరోవైపు, కొవిడ్ నుంచి రక్షణ కోసం ఏప్రిల్ నెలలో ప్రికాషనరీ డోసు కార్యక్రమాన్ని కేంద్రం ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాదాపు 9 నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

## ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యాయత్నం

**మొదటిపేజీ తరువాయి..**

చేయించడంతోనే నిందితుడు ప్రసాద్ గౌడ్.. ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై కక్ష పెంచుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎమ్మెల్యే ఇంటి దగ్గర ప్రసాద్ గౌడ్ అనుమానాస్పదంగా తిరగడంతో ఎమ్మెల్యే సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు.
దీంతో బంజారాహిల్స్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రసాద్ గౌడ్ నుంచి కత్తి, ఒక పిస్తోలును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిని అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. ఆర్మూరు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై హత్యా ప్రయత్నానికి ప్లాన్ జరిగిందనే ప్రచారం సాగింది. ఎందుకంటే బంజారాహిల్స్‌లో ఆయన ఇంటి వద్ద గుర్తుతెలియని ఒక వ్యక్తి తచ్చట్లాడుతూ కనిపించాడు. సదరు వ్యక్తి వద్ద కత్తి, పిస్తోలు కూడా ఉండటంతో మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. తన భార్యను సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేయడంతో సదరు నిందితుడు కక్ష పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరగుతుండటంతో ఎమ్మెల్యే సిబ్బందికి అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి.. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి ఒక కత్తి, పిస్తోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ వ్యక్తిని విచారిస్తున్నట్లు బంజారా హిల్స్ పోలీసులు పేర్కొన్నారు. తనభర్త ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలవాలని వెళితే హత్యచేయడానికి వచ్చాడని, ఆయుధాలు ఉన్నాయని చెప్పడం కుట్ర తప్ప మరోటి కాదని ఆర్మూర్‌కు చెందిన కల్లెడ గ్రామ సర్పంచ్ లావణ్య అన్నారు. బంజారాహిల్స్, రోడ్డు నెంబర్ 12లోని ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై హత్యకు కుట్ర జరిగిందన్న దానిపై లావణ్య స్పందించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో తమకు గొడవ జరిగిందని, అప్పటి నుంచే ఆయన మాపై కక్ష పెంచుకున్నారని చెప్పారు. కల్లెడిలో తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన.. రూ.18 లక్షల బిల్లులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆపేశారని ఆరోపించారు. అకారణంగా తనను సస్పెండ్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చాలాసార్లు ఎమ్మెల్యే, కలెక్టర్ చుట్టూ తిరిగా మన్నారు. చివరికి హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలవడానికే తన భర్త ప్రసాద్ గౌడ్ వెళ్లారని తెలిపారు. తన భర్త కత్తి, తుపాకీ తీసుకెళ్లాడని దుష్ప్రచారం చేస్తున్నారని సర్పంచ్ లావణ్య వాపోయారు. కలవడానికి వచ్చిన వ్యక్తిపైనా నిందలు వేసి అదుపులోకి తీసుకోవడం చూస్తుంటే ఎంతగా కక్ష పెంచుకున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు.

## జిల్లాలో ఉగ్ర లింకులపై ఎన్ఐఎ దృష్టి

### నవీద్‌కు చెందిన ఆర్థిక లావాదేవీలపై ఆరా

### 12న విచారణకు రావాలని ఆదేశం

### పాస్‌పోర్ట్, బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసినట్లు సమాచారం

నిజామాబాద్,ఆగస్ట్2: జిల్లాలో ఉగ్ర లింకులపై ఎన్ఐఏ ప్రత్యేక నిఘా పెట్టారు. ఆర్మూర్‌కు చెందిన షేక్ నవీద్ వ్యవహారాలపై విచారణ వేగవంతం చేశారు. నవీద్ పాస్‌పోర్టు, బ్యాంక్ ఖాతాలు, సెల్‌ఫోన్లను ఎన్ఐఏ సీజ్ చేసింది. అలాగే ఆగస్టు 12న విచారణకు రావాలని ఎన్ఐఏ నోటీసులు జారీ చేశారు. విదేశాల నుంచి వచ్చిన డబ్బు ఎటు వెళ్లిందనే కోణంలో విచారణ చేపట్టారు. విదేశాల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌పై అధికారులు ఆరా తీస్తున్నారు. జిల్లాలో ఉగ్రకదలికలపై జాతీయ దర్యా ప్తు సంస్థ(ఎన్ఐఏ) ప్రత్యేక నిఘా పెట్టింది. ఆదివారం జిల్లాలోని ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్‌లో సోదాలు నిర్వహించి అధికారులు ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నా రు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయన్న అనుమానంతో ఆయువకుడిని విచారించి నోటీసులు అందజేశారు. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిఘా విభాగం అధికారుల సమన్వయంతో విచారణ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. వారికి సంబంధించిన కీలకమైన ఫోన్‌లు, ఇతర వస్తువులను ఎన్ఐఏ అధికారులు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. జిల్లాకు అకస్మాత్తుగా ఎన్ఐఏ అధికారులు రావడంతో జిల్లా పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. నిఘా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆర్మూర్‌లోని జిరాయత్‌నగర్‌లోని ఓ యువకుడికి ఇతరప్రాంతాల నుంచి నిధులు రావడం, విదేశాలకు తరచూ ఫోన్ మాట్లాడుతుండడం గుర్తించి ఎన్ఏఐ అధికారులు ఆదివారం యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీసుల సహకారంతో యువకుడిని విచారించారు. అతనికి సంబంధించిన ఫోన్ డాటాను పరిశీలించడంతో పాటు ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఎక్కడెక్కడి నుంచి అతనికి నిధులు వచ్చాయి. ఎవరు పంపారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మరొకరిని నిజామాబాద్‌కు తీసుకువచ్చి మరోసారి విచారించి నోటీసులు అందజేశారు. ఈ నెల 12న విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. స్థానిక పోలీసులను కూడా అప్రమత్తంగా ఉండడంతో పాటు నజర్ పెట్టాలని కోరినట్లు సమాచారం. ఆ యువకునికి సంబంధించిన ఫోన్, పాస్‌పోర్ట్‌తో పాటు ఇతర వస్తువులను ఎన్ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. యువకుడికి సంబంధించిన బ్యాంకు ఖాతాలతో పాటు ఆర్థిక లావాదేవీలను కూడా పరిశీలించినట్లు సమాచారం. కుటుంబం పేదరికంలో ఉండడం వచ్చిన నిధులు ఎటువెళ్లాయో ఎన్ఐఏ అధికారులు సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. అయితే ఎన్ఐఏ అధికారులు యువకుడికి సంబంధించి ఎలాంటి విషయాలను ప్రకటించకపోయినా తీవ్రవాద కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపైనే ఆరా తీసినట్లు తెలుస్తోంది. గత నెలలోనే పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాకు



చెందిన కొంతమందిని జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి కార్యకలాపాలపై నిఘాపెట్టారు. సుమారు 300 మంది వరకు శిక్షణ ఇవ్వడంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇప్పటికీ ఐదుగురిని అరెస్టుచేసిన పోలీసులు ఈ కేసులో 29 మందిపై కేసు నమోదు చేశారు. మిగతావారిని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. గత సంవత్సరం పాస్‌పోర్ట్‌ల జారీ కూడా జాతీయస్థాయిలో చర్చకు దారి తీసింది. బోధన్ కేంద్రంగా 75 మందికి పైగా రోహ్యింగాలు, ఇతరులకు ఒకటే ఇంటి నుంచి పాస్‌పోర్టులు జారీకావడంతో జిల్లా పోలీసులతో పాటు కేంద్ర నిఘా విభాగం, ఎన్ఐఏ అధికారులు కూడా దర్యాప్తు చేపట్టారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేశారు. మహారాష్ట్ర సరిహద్దుగా ఉన్న ఈ జిల్లాలో ప్రతి సంవత్సరం ఏదో రూపంలో ఇలాంటి కార్యక్రమాలు బయటపడుతుండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటెలిజెన్స్ వింగ్‌తో పాటు ఎస్‌బీ కౌంటర్ ఇంటెలిజెన్స్ కూడా మరింత బలోపేతం చేసే ప్రయత్నంలో ఉన్నారు.

## గోదారి వరదల్లో నష్టపోయిన "కేజ్ కల్చర్" బాధితులకు పరిహారానికి కృషి

**మొదటిపేజీ తరువాయి..**

కొట్టుకుపోవడంతో జరిగిన నష్టానికి ప్రభుత్వం నుండి తగిన రీతిలో నష్టపరిహారం చెల్లించేందుకు కలషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక




సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ మేరకు బాధితుల తరఫున తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, కేజ్ కల్చర్ నిర్వాహకుడు పిట్టల తిరుపతి తదితరులు ఆర్థిక మంత్రి హరీష్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ ను మంగళవారం మధ్యాహ్నం వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు.
ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్ రావు బాధితులతో మాట్లాడుతూ రిజర్వాయర్లలో అధునాతన పద్ధతుల్లో నిర్వహిస్తున్న "కేజ్ కల్చర్" లాంటి ఆధునిక ప్రయోగాలకు ప్రమాదభీమా సౌకర్యం వర్తించే పోవడం శోచనీయని, సంబంధిత అధికారులతో చర్చించి భీమా సదుపాయాన్ని కల్పించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తానని తెలిపారు. ప్రకఅతి వైపరిత్యాలు సంభవించిన సందర్భాల్లో జలాశయాల్లో అధునాతన పద్ధతుల్లో చేపలపెంపకానికి సంబంధించి ఎలాంటి నష్టాలు సంభవించకుండా అవసరమైన చర్యలు తీసుకునేందుకు తగిన ముందుజాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా మత్స్యశాఖ పక్షాన తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.
ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ప్రభుత్వ సహకారంతో ప్రయోగాత్మకంగా మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మొత్తం ఎనిమిది కేజ్ కల్చర్ యూనిట్లు జూన్ 13వ తేదీన గోదావరి నదికి అనూహ్యంగా పోటెత్తిన భారీ వరదల్లో పూర్తిగా కొట్టుకుపోయాయని, కేజ్ కల్చర్ యూనిట్లతో పాటుగా సుమారు కోటి రూపాయలు విలువ చేసే దాదాపు వంద టన్నుల చేపలు, నాలుగు మోటారు బోట్లు, సుమారు పది టన్నుల నిలువ చేసిన దాణా, ఫ్లోటింగ్ హౌజ్ (నీటిపై తేలియాడే ఇల్లు), తదితర విలువైన సామాగ్రి పూర్తిగా ఈ వరదల్లో కేజ్ కల్చర్ యూనిట్లు తోపాటు కొట్టుకుపోయి అపార నష్టం జరిగిందని బాధితులు తమ వినతి పత్రంలో వివరించారు.
ఆధునిక పద్ధతుల్లో చేపలను పెంచే ప్రక్రియను ఎంతో సాహసంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన తమను ఆదుకోవడం ద్వారా భవిష్యత్తులో తమ లాగా ఆధునిక చేపలు పెంపకానికి ముందుకువచ్చే ఔత్సాహిక మత్స్యకారుల్లో విశ్వాసాన్ని కలిగించాలని బాధితులు ప్రభుత్వానికి ఈ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పాలిట విశ్వాసఘాతకులు

**మొదటిపేజీ తరువాయి..**

సోనియాగాంధీని ఈడీ వేధిస్తుంటే అమిత్ షా దగ్గరకు వెళ్లి కాంట్రాక్టులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకున్నారని.. కాంగ్రెస్ పాలిట విశ్వాసఘాతకులుగా మారారని మండిపడ్డారు. మునుగోడు గా మారారని మండిపడ్డారు. మునుగోడు ప్రజలు సోనియాగాంధీ ప్రతినిధిగా రాజగోపాల్ రెడ్డిని గెలిపించారని.. అలాంటి సోనియాగాంధీని అవమానించిన వారిని పక్కన చేరిన వారిని ఉపేక్షించబోమని అన్నారు. తల్లిలాంటి సోనియాగాంధీని మోదీ, అమిత్ షాను ఈడీ విచారణ పేరుతో వేధిస్తుంటే.. వారి పక్కన చేరిన వ్యక్తిని అసలు మనిషి అని అనలేమని తీవ్రంగా మండిపడ్డారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని.. ఈ నెల 5న మునుగోడులో కాంగ్రెస్ నేతలంతా సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో తనతో పాటు తెలంగాణ కాంగ్రెస్ నేతలంతా పాల్గొంటామని రేవంత్ రెడ్డి అన్నారు. రేపటి నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నేతలంతా మునుగోడు చేరుకుని అక్కడి ప్రజలను కలుసుకోవాలని ఆయన అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ వ్యక్తి అని.. ఆయన కాంగ్రెస్తో ఉంటారని అన్నారు. ఇదే విషయాన్ని ఆయన కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన కూడా మునుగోడులో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తారని.. మునుగోడు నియోజకవర్గం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వస్తుందని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోందని.. ఈ నెల 5 నుంచి అక్కడ కాంగ్రెస్ గెలుపు కోసం సన్నద్ధమవుతుందని అన్నారు. ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజగోపాల్ రెడ్డి రాజీనామా.. ఆ ఒక్క కుటుంబమే అంటూ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగతంగా తనకు మంచి మిత్రుడని రేవంత్ రెడ్డి అన్నారు. తనను టీపీసీసీ చీఫ్ చేసే విషయంలో కాంగ్రెస్ అధినాయకత్వానికి ఆయన చేసిన సూచనలు కూడా కీలకమని రేవంత్ రెడ్డి చెప్పారు. తాను టీపీసీసీ చీఫ్ అయిన మరుసటి రోజే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి మూడు గంటలు చర్చించానని అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీనే అభ్యర్థి అని అన్నారు. అయితే.. కోమటిరెడ్డిని ఓడించి బీజేపీ దూకుడుకు అడ్డుకట్ట వేసి.. మరోసారి అధికారం తమదేనని ముగుగోడు గడ్డ నుంచి చాటాలని అధికార టీఆర్ఎస్ అప్పుడే తన వ్యూహాలను మొదలుపెట్టింది. అయితే.. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నిక జీవన్మరణ సమస్యగా మారనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిస్తే.. ఆ ప్రభావం వచ్చే ఎన్నికలపై పడి పార్టీ విజయావకాశాలను దారుణంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న కాంగ్రెస్ అధిష్టానం మునుగోడుపై ఫోకస్ పెంచింది. రాజగోపాల్ రెడ్డి రాజీనామాను ప్రకటించిన వెంటనే మునుగోడు నియోజకవర్గానికి సంబంధించిన స్ట్రాటజీ అండ్ క్యాంపేయిన్ కమిటీని ప్రకటించింది. ఈ కమిటీకి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కి గౌడ్ కన్వీనర్ గా నియమించింది. కమిటీ సభ్యులుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, అనిల్ కుమార్ ను నియమించింది కాంగ్రెస్ అధిష్టానం. అయితే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఈ కమిటీలో చోటు కల్పించలేదు. వెంకట్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న భువనగిరి ఎంపీ స్థానం పరిధిలోకే మునుగోడు నియోజకవర్గం కూడా వస్తుంది. అయితే.. స్థానిక ఎంపీకి కమిటీలో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడంపై స్థానికంగా అనేక వాదనలు వినిపిస్తున్నాయి. ఆయనకు కాంగ్రెస్ హై కమాండ్ షాక్ ఇచ్చిందని కూడా కొందరు వాదిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కావాలనే ఆయనను పక్కనపెట్టిందా? లేదా.. ఎన్నికల నాటికి మరేదైనా బాధ్యతలను అప్పగిస్తుందా? అనేది తేలాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. అయితే.. ఈ రోజు సాయంత్రం మీడియాతో మాట్లాడిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాత్రం.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మునుగోడులో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయనున్నారని ప్రకటించారు.

# వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**మొదటిపేజీ తరువాయి..**

పాదయాత్రను ప్రజలు ఆశీర్వదించారని..మూడవ విడత పాదయాత్ర కూడా విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.
ఇంజనీరింగ్ లోపంతోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పంపు హౌస్‌లు మునిగాయన్నారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టారని..కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్‌కు డబ్బు సంపాదించే మిషన్‌గా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు జాతీయహోదా ఇవ్వలేదని అడుగుతున్న కేసీఆర్... ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతిస్థాయిలో అవినీతి జరుగుతోందని విమర్శించారు. దేశాన్ని ఏళ్లుగా పాలించిన వాళ్లు ప్రజలను పట్టించుకోలేదని షెకావత్ అన్నారు. దళితుడైన రాంనాథ్ కోవింద్ తోపాటు గిరిజన మహిళైన ముర్మును రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారని మండిపడ్డారు. కుటుంబహితమే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగుతోందని.. అవినీతి పరులకు ఆయన అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. మోడీ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయన్న ఆయన..ప్రపంచంలో భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. అడుగడుగునా ప్రశ్నిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ గడ్డపై కుటుంబ పాలనను ప్రజలు పాతర పెడుతారని తెలిపారు. సంవత్సరం తర్వాత.. మార్పు తప్పకుండా వస్తుందని.. అధికారులు తెలుసుకోవాలని.. చట్టప్రకారం పని చేయాలని వారికి సూచించారు. ఉన్న గద్దె ఊడిపోయే పరిస్థితి వచ్చిందని.. ఢిల్లీలో గద్దెనెక్కేది తర్వాత ఆలోచించాలన్నారు. అన్యాయంగా వ్యవహరిస్తే.. ప్రజలు క్షమించరన్నారు. బండి సంజయ్ నిర్వహిస్తున్న పాదయాత్రను ప్రజలు ఆదరిస్తున్నట్లు తెలిపారు. యాదాద్రిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నిర్వహిస్తున్న మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర కొనసాతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ సర్కార్ మాటలే తప్ప చేతల ప్రభుత్వం కాదని, అక్రమాలకు, అత్యాచారాలకు, దారుణాలకు ప్రతిరూపం ఈ ప్రభుత్వమని దుయ్యబట్టారు. అధికార దుర్వినియోగ ప్రభుత్వం ఏదైనా ఉందంటే..అది తెలంగాణ సర్కార్ అని విమర్శించారు. ధర్మాన్ని, న్యాయాన్ని పక్కన పెట్టి నా రాజ్యం అంటూ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. సామాజిక న్యాయం, సచివాలయం ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు ఉన్నారని.. వీరంతా ప్రజలను కలుస్తారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం మాత్రం ప్రజలను కలవరని వ్యాఖ్యానించారు. ఇక్కడ రైతులు నష్టపోతుంటే.. పంజాబ్ రాష్ట్రానికి వెళ్లి డబ్బులు ఇస్తారని విమర్శించారు. రైతుల దగ్గరి నుంచి వడ్లు కొంటున్నామంటూ ఊదరగొట్టి.. ఇప్పుడు మాట మార్చారన్నారు. రూ. 1300 ఎంఎస్ పీ ఉంటే.. ఏడు సంవత్సరాల్లో రూ. 2 వేల 060 చేశామని..రైతులకు మేలు జరగలేదా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో, దళితుడిని ముఖ్యమంత్రి చేయడం.. దళితులకు న్యాయం చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి.. ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారని విమర్శించారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే హామీలిచ్చి అనంతరం మరిచిపోతారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని అప్పులు చేశారో లెక్కలేదన్నారు. మజ్లిస్ పార్టీకి కీలుబొమ్మగా మారిందని.. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అందుకే నిర్వహించడం లేదన్నారు. యూరియాకు రూ. 3,700 సబ్సిడీ ఇస్తున్నట్లు, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తే..అవి తెలంగాణ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇస్తామని కేంద్రం చెబుతుంటే.. వారి డేటాను పంపించకపోవడం దారుణమన్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ. 20 వేల కోట్లు కేటాయించి పనులు చేయిస్తున్నామన్నారు. అలాగే లక్షా 4 వేల కోట్లు జాతీయ రహదారుల కోసం ఖర్చు పెట్టినట్లు తెలిపారు. ఈ రోడ్లపై తెలంగాణ ప్రజలు తిరగడం లేదా ? అని ప్రశ్నించారు. భువనగిరిలో ఎయిమ్స్ ఆసుపత్రి నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. రూ. 900 కోట్లతో నూతన భవనం నిర్మిస్తున్నట్లు.. త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. దీనిపై ఓ మంత్రి విమర్శలు చేస్తున్నారని.. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. సనత్ నగర్ లో ఈఎస్ఐ మెడికల్ కాలేజీ రన్ చేస్తున్నట్లు.. ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ కు డబ్బులు కేటాయించడం లేదని విమర్శించారు. వరంగల్ లో రైల్వే కోచ్ పనులు ఆగిపోయాయని, రామగుండంలో యూరియా ఫ్యాక్టరీ పెడితే.. ప్రొడక్షన్ ఆపి వేయడం దారుణమన్నారు. ఇవన్నీ కేంద్రం చేస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. టీఆర్ఎస్ లో ఉన్న వాళ్లందరూ స్వార్థపరులని, తెలంగాణ వద్దన్న వారు ప్రభుత్వంలో ఉన్నారని విమర్శించారు. బీజేపీ పార్టీపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. గోల్కొండ కోట మీద కాషాయ జెండా ఎగరేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు యాదాద్రి జిల్లా వంగపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. చార్మినార్ వద్ద సభ పెట్టి సత్తా చాటామన్న బండి సంజయ్.. బీజేపీ గెలవగానే తొలుత భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటామని చెప్పారు. ప్రతి కార్యకర్త ఉగ్రనరసింహా స్వామి అవతారమెత్తి కేసీఆర్‌ను గద్దెదించాలని పిలుపునిచ్చారు.
ప్రజా సంగ్రామ యాత్ర చూసి కేసీఆర్ వణికిపోతుండని బండి సంజయ్ అన్నారు. మూడో విడత సంగ్రామ యాత్ర యాదగిరిగుట్ట నుంచి ప్రారంభించడంతో సీఎంకు భయం పట్టుకుందని చెప్పారు. లక్ష్మీ నరసింహ స్వామిని ముంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన తన గతి ఏమవుతుందోనని ముఖ్యమంత్రి ఆందోళన చెందుతున్నాడని అన్నారు. కేసీఆర్ సీఎం హోదాలో ఢిల్లీకి పోతే షెడ్యూల్ ఉండదా అని ప్రశ్నించిన బండి సంజయ్.. అసలు ఆయన ఎందుకు హస్తినకు వెళ్లారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బుక్కెడు బువ్వ కోసం ట్రిపుల్ ఐటీ విద్యార్థులు గోస పడుతున్నారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి నిజాయితీ ఉంటే ట్రిపుల్ ఐటీకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏం ఒరగబెట్టని కేసీఆర్ ఢిల్లీ వెళ్లి ఏం చేస్తాడని బండి సంజయ్ సటైర్ వేశారు. రాష్ట్రాన్ని సాధించుకున్నది అవస్థలు పడేందుకేనా అని సీఎంను నిలదీశారు. కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. రైతులను నిండా ముంచిన ఘనత కేసీఆర్ కే చెల్లిందని అన్నారు. ఫ్రీ యూరియా ఇస్తానని పాలాభిషేకం చేయించుకున్న ముఖ్యమంత్రి ఆ హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. వాసాలమర్రికి అభివృద్ధి కోసం ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ మూర్ఖపు, చేతగాని పాలన వల్ల చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇప్పటికైనా బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరాన్ని నిండా ముంచిన ఘనత కేసీఆర్ కు దక్కిందని సంజయ్ విమర్శించారు. ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చుంటే దేశం మొత్తం ఇప్పుడు బీజేపీని నిలదీసేదని అన్నారు. కేసీఆర్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదామని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ను మట్టికరిపించే అవకాశం హుజురాబాద్ ప్రజలకు దక్కిందని..ఇప్పుడు నల్గొండ జిల్లా ప్రజలకు దక్కబోతోందని చెప్పారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో బండి సంజయ్ సంగ్రామ యాత్ర సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ గడ్డమీద బీజేపీ జెండా ఎగిరేవరకు అండగా ఉంటామని తెలిపినట్లు చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ రాకెట్ వేగంతో దూసుకుపోతోందని..అర్జునుడికి పక్షి కన్ను కనపడినట్లు, తమకు కేసీఆర్ ను గద్దె దించడమే కనపడుతోందన్నారు. నేను కారులో వస్తున్నప్పుడు ఒక ముఖ్యమైన వ్యక్తి ఫోన్ చేశారు. మేము బీజేపీ వైపు చూస్తున్నాం అని చెప్పారు. 2014 కి ముందు కులం, మతం అనే సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడాం. మళ్ళీ ఇప్పుడు బీజేపీని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కొట్లాడుదాం అని చెప్పాడు అని ఈటల తెలిపారు. ఇనుప కంచెలు..పోలీసుల పహారాలో కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నాడని..ఆయన ఉంటే ప్రగతి భవన్ లేదంటే ఫామ్ హౌజ్‌లో అని విమర్శించారు. ఎవరిని కదిలించినా..ఒక్కటే నినాదం అని..కేసీఆర్ ను బొందపెట్టే నినాదమని అన్నారు. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్..ఆ మాట తప్పి మోసం చేశాడని ఈటల రాజేందర్ ఆరోపించారు. కానీ మోడీ మాత్ర ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేశారని చెప్పారు. గిరిజనులపై లాఠీచార్జి చేస్తూ.. ప్రభుత్వం వాళ్ళను హింసిస్తోందని మండిపడ్డారు. దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉందని..20వ రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంతరించిపోతున్న పార్టీ అని విమర్శించారు.
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నాగుల పంచమి సందర్భంగా ఖైరతాబాద్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి.. యాదగిరిగుట్టకు బయల్దేరారు. ఉదయం ఖైరతాబాద్ అమ్మవారి టెంపుల్ లో పూజలు చేసిన సంజయ్.. పార్టీ కార్యాలయం నుంచి యాదాద్రికి చేరుకున్నారు.

# నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి కి వినతి

## ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు నుకలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు



జగిత్యాల నియోజకవర్గ పరిధిలో పలు రోడ్లు, వంతెనలు పూర్తిగా దెబ్బతిన్నాయని రోడ్లు మరియు వంతెనల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. బీర్ పూర్ మండల రోళ్ల వాగు ప్రాజెక్ట్ మరియు అర గుండాల ప్రాజెక్ట్ భారీ వర్షాలు, వరదలకు ప్రాజెక్ట్ లకు నష్టం వాటిల్లిందని, నీటి నిల్వ సామర్థ్యం లేకుండా పోయిందని ప్రాజెక్ట్ కట్ట మరమ్మత్తు పనులను నిధులు మంజూరు చేయాలని, దాదాపు వెయ్యి ఎకరాలలో పంట నష్టం జరగడమే కాక ఇసుక మేటలు వేయడం వల్ల పంట సాగుకు ఇబ్బందిగా మారిందని రైతులకు నష్ట పరిహారం అందజేయాలని వారికి బాసటగా నిలవాలని ముఖ్యమంత్రి ని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



లింగాల ఘనపూర్ మండలం కళ్లెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు లేబర్ కార్డులను ఉచితంగా పంపిణీ చేసిన ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి

# పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేత


**లింగాల ఘనపురం ఆగష్టు 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నేలపోగుల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుగ్గిల్ల అబ్బసాయిలు కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసిన



సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిల కొమురయ్య ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, మైల్ల సాయిలు, గుగ్గిళ్ళ రామచంద్రం, గుగ్గిల సామేల్, గుగ్గిళ్ళ అబ్బసాయిలు, గుగ్గిళ్ళ సోమయ్య, బాషపాక రాములు, కొల్లూరి కొమరయ్య, గొల్లకొండ యాదయ్య, ఎల్లేష్, సోమన్న, సాగర్ పాల్గొన్నారు.

# న్యాయవాదిని చంపిన హంతకుల్ని కఠినంగా శిక్షించాలి


**ఇబ్రహీంపట్నం ఆగస్టు 02 (ప్రజామంటలు):** హన్మకొండ కు చెందిన న్యాయవాది మూలగుండ్ల మల్లారెడ్డి పై దాడి చేసి అత్యంత కిరాతకంగా చంపిన హంతకుల్ని



కఠినంగా శిక్షించాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మంథనిలో వామన్ రావ్ దంపతుల హత్యఘటన మరవకముందే మరో దుర్ఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనల్లో నిందితుల తరపున రాష్ట్రంలోని ఏ న్యాయవాది కూడా వకాల్తా పుచ్చుకోకుండా, నిందితుల తరపున వాదించకుండా అన్ని బార్ అసోసియేషన్ లు సమిష్టి తీర్మానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి హంతకుల నేరాల్ని ఆధారాలతో రుజువు చేసి, వారికి కోర్టులో కఠిన శిక్షలు పడేలా పోలీసులు కృషి చేసినప్పుడే ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కావని ఈ సందర్భంగా శ్రీనివాస్ పేర్కొన్నారు.

# నేషనల్ హైవే అథారిటీ చీఫ్ జనరల్ మేనేజర్, ఆర్.వో. కృష్ణ ప్రసాద్ లను కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్

**హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు):** చీఫ్ జనరల్ మేనేజర్ అర్ వో కృష్ణ ప్రసాద్ ని హైదరాబాద్ లో వారి కార్యాలయం లో కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్



కుమార్. జగిత్యాల జిల్లా గా ఏర్పడిన తర్వాత నిత్యం 10 నుండి 15 వేల మంది ప్రజలు జిల్లా కేంద్రానికి వివిధ పనులపై రాకపోకలు సాగిస్తున్నారని, జగిత్యాల జిల్లా కేంద్రం గా వెళ్ళే రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల ప్రజలు నిత్యం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ,పోలీస్ శాఖ సైతం ప్రమాదాలు జరిగే ప్రాంతంలో బారికేడ్లను ఏర్పాటు చేశారనీ, జగిత్యాల నుండి తిప్పన్నపేట వెళ్ళే రహదారి మరియు ధరూర్ వెళ్ళే రహదారి నాలుగు లైన్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు గా మంజూరు చేయడం ద్వారా ప్రమాదాలను అరికట్టే అవకాశం ఉందని, నాలుగు లైన్ల రహదారి వల్ల వాహనదారులు ఒక క్రమ పద్ధతిలో రాకపోకలు సాగించడానికి అవకాశం ఉంటుందని ప్రమాదాలు తగ్గుతాయని నాలుగు లైన్ల బ్లాక్ స్పాట్ రోజు రోడ్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అంతకుముందు జగిత్యాల చలిగల్ రహదారి బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేసినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ఎంపీపీ బర్త్ డే వేడుకలు

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

**కొడిమ్యాల ఆగస్టు 02 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల పరిషత్ అధ్యక్షులు మెనేని స్వర్ణలత -రాజ నర్సింగరావు పుట్టినరోజు పురస్కరించుకొని సుమారు 200 మంది విద్యార్థులకు నోట్ బుక్కులు మరియు పెన్నులను మంగళవారం ఎంపిపి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వర్ణలత-రాజ నరసింగారావు మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మరియు మీ కుటుంబానికి మంచి పేరు తేవాలని ప్రభుత్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వివిధ రంగాలలో ముందున్నారని మీరు కూడా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు. అనంతరము పదవ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీపీ స్వర్ణలత-రాజ నర్సింగరావు లకు పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి శాలువా కప్పి పాఠశాల తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీపీ విద్యార్థులకు నోటు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ నోటుబుక్కు లను పెన్నులను స్పాన్సర్ చేసిన ఎంపీటీసీ సామల లక్ష్మణ్ కు ఎంపిపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ కొడిమ్యాల టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీపీ మేనేని స్వర్ణలత- రాజనర సింగరావు పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొడిమ్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు , జెడ్పిటిసి ప్రశాంతి, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్, ఎంపీటీసీ సామల లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్, చెప్యాల ఎంపీటీసీ మల్లారెడ్డి, గౌరాపూర్ ఎంపీటీసీ మరియా, నల్గొండ ఎంపీటీసీ సింధూజ






తిప్పాయపల్లి సర్పంచ్ మ్యాకల లత-మల్లేశం వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, మొగిలి రాకేష్, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, టి.ఆర్.ఎస్. నాయకులు చొక్కాల సాయికుమార్, కాయిత రాజు, చొక్కాల మహిపాల్, రాజ్, అజయ్ రెడ్డి, శ్రవణ్, రాకేష్, డానియల్ అఖిల్, చరణ్, వినోద్, సంతోష్ ప్రధానోపాధ్యాయులు నాంపెల్లి మల్లేశం, ఉపాధ్యాయులు మన్మధ రెడ్డి, నరేందర్ రెడ్డి, విజయ శకుంతల, ఉమ, తిరుపతి పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల ఆగష్టు 02 (ప్రజామంటలు):** స్థానిక అమీనాబాద్ 11వ వార్డ్ లో ఉర్దూ మీడియం స్కూల్ గురుంచి అక్కడి వసతుల లేమి గురుంచి తెలుసుకొని స్థానిక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంటనే స్పందించి మంగళవారం స్కూలును సందర్శించి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... దాదాపుగా అప్పుడు 2004-09 మధ్య కాలంలో స్థానిక అమీనాబాద్ ఉర్దూ మీడియం స్కూల్ తో సహా ఒక 8 ఉర్దూ మీడియం స్కూల్ స్ని తాను ప్రత్యేకంగా చొరవ తీసుకొని మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ప్రస్తుతం స్థానిక అమీనబాద్ బస్తి వాసులు కడు పేదరికం లో ఉండి జీవనం సాగిస్తున్నారు. వారి పిల్లలు స్కూల్ లో చదవిద్దాం అనుకుంటే ఇప్పటి ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వసతులు సరిగా లేక బస్తీ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని అన్నారు. ఇపుడు స్కూల్ లో 58 మంది ఉన్న ఒక ఉపాధ్యాయులు మాత్రమే వచ్చారని చెప్పారు. స్కూల్ కాంపౌండ్ వాల్ మంజూరు చేయిస్తానని అలాగే 12 వ వార్డ్ లోని గాంధీనగర్ హై స్కూల్ లో ప్రస్తుతం. 2 గదులు. మాత్రమే బాగుండి మిగతా తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నందున పిల్లలు తల్లి తండ్రులు పిల్లలను ప్రైవేట్ బడులకు పంపుతున్నారు. ప్రస్తుతం 106. మంది ఉన్నారనే సాకుతో మన ఊరు మన బడి లో చేర్చ లేదని స్కూల్ భవనం నిర్మించి సౌకర్యాలు కల్పిస్తే పిల్లలు పెరిగే అవకాశం ఉన్నదని దీనిపై కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయ లక్ష్మీ దేవేందర్ రెడ్డి, మాజీ



కౌన్సిలర్ అల్లాల సరిత, స్థానిక అమీనబాదు నాయకులు తాజ్ బాయ్, ఇర్ఫాన్, రఫిక్, అహ్మద్, యోనుస్, 12వ వార్డ్ కౌన్సిలర్ జీవన్, నాయకులు బొల్లి శేఖర్, స్థానిక వార్డ్ నాయకులు బొల్లారపు గిరిధర్, అనిల్, శివకృష్ణ యూత్ సభ్యులు రాజేష్, మధు, రవి,శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.సి డ్రైవర్ శంకర్ కు సన్మానం

**చిగురుమామిడి ఆగస్టు 02 (ప్రజామంటలు):** ఆర్.టి.సి. సంస్థలో డ్రైవర్ గా పనిచేసి పదవీవిరమణ పొందిన గర్శకుర్తి శంకర్ ను ఈరోజు నగరంలోని తారక హెటల్ లో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక, కరీంనగర్ నగర శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు, నగర ప్రధాన కార్యదర్శి నడిగొట్టు కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, హాజరై గర్శకుర్తి శంకర్ కు సన్మానం చేసి అనంతరం ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గర్శకుర్తి శంకర్ ఆర్.టి.సి సంస్థలో డ్రైవర్ గా గత ముప్పై సంవత్సరాలు తన పూర్తి సేవలు ఇచ్చి వారి విధి నిర్వహణలో లక్షలాది మంది ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు, ఇప్పటి వరకు ఎలాంటి రిమర్క్ లు లేకుండా వారి ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారని వారు అన్నారు. ఇక పదవీ విరమణ పొందిన తరువాత వారు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు. అదేవిధంగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ గర్శకుర్తి శంకర్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గా సంఘానికి విశేషంగా సేవలు చేస్తున్నారని వారు ఇకముందు కూడ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నిర్వహించే కార్యక్రమాలలో మరింత ఉత్సవంతో పాల్గొన్ని ఈ విశ్రాంత సమయంలో సంఘానికి సేవలు అందించి సంఘం అభివృద్ధి కృషి చెయ్యాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన వారందరు గర్శకుర్తి శంకర్ గారిని ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు





టిఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు విలసాగరం తిరుపతి, గడ్డం హరికిషన్, ముత్యాల లక్ష్మయ్య, మల్లెంకి శ్రీనివాస్, సమ్మేట లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, జనగమ సత్యనారాయణ, కొత్వల ప్రసాద్, గర్శకుర్తి రవీందర్, అదిములం మహేష్, గర్శకుర్తి రాంప్రసాద్, కొత్వల అంజనేయులు, శ్రీరాముల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**జనగామ ఆగస్టు 2 (ప్రజామంటలు):** గ్రూప్-4 పోస్టులకు భారీగా ఎసరు పెట్టి, నిరుద్యోగుల జీవితాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని, విఆర్వో లను ఇతర శాఖలలోకి సర్దుబాటు చేసే జీవో నెంబర్ 121ని తక్షణమే రద్దు చేయాలని జనగామ ఎవల్యూషన్ జిల్లా అధ్యక్షులు బిట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయం నుండి జనగామ ఎవల్యూషన్ జిల్లా అధ్యక్షులు బిట్ల గణేష్ పత్రిక ప్రకటన విడుదల సందర్భంగా మాట్లాడుతూ విఆర్వో ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైందికాదని, సీఎం కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 22 నెలలుగా విఆర్వో లను రోడ్డు పాల్జేసిన ముఖ్యమంత్రి ఇప్పుడు లాటరీల ద్వారా ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేసేందుకు జీవో నెంబర్ 121ని జారీ చేయడం, వారిని అవమానించడమేనని తెలిపారు. కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసిన, రెవిన్యూ శాఖలో ఒక్క విఆర్వో పోస్టు కూడా కొత్తగా క్రియేట్ చేయలేదని విమర్శించారు. విఆర్వో లను వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తుండటంతో గ్రూప్-4 కొలువులకు భారీగా గండి పడుతుందని, ఇప్పటికే ఈ గ్రూప్-4 లో ఖాళీగా చూపిస్తున్న దాదాపు 3వేల విఆర్వో పోస్టులు భర్తీ చేసే ఛాన్స్ లేదనే సాకుతో రద్దు జరుగుతుందని, దీనితో ఊరించిన ఉద్యోగాలు ఉసూరు మంటున్నాయని తెలిపారు. 80వేల కొలువుల జాతరంటూ ప్రకటనలు చేస్తున్న సర్కారు క్రమంగా వాటిని పాత రవేస్తుందని అన్నారు. ఎన్నో ఆశలతో నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించాలనే సంకల్పంతో కోచింగ్ సెంటర్



లను ఆశ్రయించి లక్షలాది రూపాయలు ఖర్చులు పెట్టి కోచింగ్ లు తీసుకుంటుంటే ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలకు ఎసరు పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వం 80వేల కొలువుల ప్రకటనకు కట్టుబడి నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని, వివిధ శాఖల్లో విఆర్వో లను సర్దుబాటు చేసే జీవో నెంబర్ 121ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఆరోగ్యకరమైన సమాజం కోసం మంచి అలవాట్లు

**నర్మెట ఆగస్టు 02 (ప్రజామంటలు):** మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని




సైబర్ అంశాల పట్ల జాగ్రత్తలు వ్యవహరించాలని సి.ఐ. పి. నాగబాబు మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ.... సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి నైతిక విలువలను పాటించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్వహించడం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్మెట ఎస్ఐ ఎస్. నవీన్ కుమార్, ఉపాధ్యాయులు వేముల సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

## కల్వకుంట్ల సుజిత్ రావు

**మెట్ పల్లి ఆగస్టు 02 (ప్రజామంటలు):** ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు డివిజన్ పరిధిలోని మల్లాపూర్, ఇబ్రహింపట్నం,మెట్పల్లి కి చెందిన వీఆర్ఏలు 9వ రోజు నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుజిత్ రావు మాట్లాడుతూ. వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేయాలని, అర్హత గల వారికి ప్రభుత్వంతో పాటు, 55 సంవత్సరాలు పైబడిన వారి కుటుంబాలలో వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జేఏసీ చైర్మన్ గోరువంతుల సుధాకర్, కో చైర్మన్ పురె వినోద్, బురం ప్రవీణ్ గంగాధర్ రవి కైలాస్ సతీష్ రాజేందర్ కైలాస్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా, కాంగ్రెస్ నాయకులు రుద్రా నారాయణ, కోన రాకేష్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో యాదగిరి గుట్ట

**తరిగొప్పుల నర్మెట్ట ఆగస్టు 02 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో యాదగిరి గుట్టలో





ప్రారంభమయ్యే మూడో విడత ప్రజా సంగ్రామ ప్రారంభ సభకు మండల అధ్యక్షులు రాజు నాయక్ పార్టీ జెండా ఊపి మాట్లాడుతూ.... నియంతృత్వ, అవినీతి, కుటుంబ పాలన విముక్తి కోసం మంగళవారం తరలి వెళ్లిన నర్మెట మండల బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం, వివిధ మోర్చల నాయకులు బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మూడో విడత ప్రజా సంగ్రామ ప్రారంభ సభకు జెండా ఊపి బయలుదేరిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లా నాయకులు ఏడెల్లి రాం నరసింహారెడ్డి, బండ ప్రసాద్, జంగా వీరకుమార్, కొన్నె రాజు, రామ్ బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# చరక జయంతి ఉత్సవం

**మల్లాపూర్ ఆగస్టు 02 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని వేంపల్లి



వెంకట్రావుపేట్ గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆవరణలో చరక జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జోగుల మమత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి కృష్ణవేణి ఆయుర్వేద వైద్య విధానం గురించి దినచర్య ఋతు చర్య గురించి వివరించారు. ఈ జయంతి కార్యక్రమానికి వైద్య సిబ్బంది గ్రామ ఎంపీటీసి వార్డు సభ్యులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు అందులో భాగంగా 128 మంది రోగులను పరీక్షించి వారికి ఉచిత ఆయుర్వేద మందులు పంపిణీ చేశామని వైద్య అధికారి కృష్ణవేణి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ నాయకులు వైద్య సిబ్బంది జ్యోతి, విజయ్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'టీ కింగ్స్ టీ స్టాల్' ను ప్రారంభించిన జనగామ జిల్లా జెడ్పీటీసీ ఫోరం అధ్యక్షులు రఘునాథపల్లీ జెడ్పీటీసీ బొల్లం అజయ్.

## అల్లీపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**రాయికల్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని జేఏసి ఆధ్వర్యంలో గ్రామంలోని యువత కుల సంఘాలకు అతీతంగా ధర్నా నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్



రెడ్డి అల్లీపూర్ మండలంగా ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజాభిప్రాయం మేరకు పాలనా సౌలభ్యం కోసం ఒడ్డె లింగాపూర్ మండలం తో పాటు అల్లీపూర్ గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని సారంగాపూర్ మండలంలోని రంగపేట, నాగునూరు, లచ్చక్క పేట రాయికల్ మండలం లోని అల్లీపూర్ కిష్టంపేట్, సింగారావు పేట, శ్రీరామ్ నగర్, కురుమపల్లె, అయోధ్య, ఉప్పుమడుగు అలూరు రాజానగర్ మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామాలను కలుపుతూ అల్లీపూర్ ను 12 గ్రామాలతో కూడిన నూతన మండలం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా జే.ఏ.సి. నాయకులు మాట్లాడుతూ.... అల్లీపూర్ గ్రామానికి అన్ని అర్హతలు ఉన్నాయని చుట్టుపక్కల గ్రామాలను కలుపుకొని నూతన మండలం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జేఏసీ నాయకులు, యువత, కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన ఉచిత కంటి శిబిరం

**మెట్ పల్లి ఆగస్టు 02 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం రాకేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి హాస్పిటల్ డాక్టర్ల చే ఉచిత కంటి శిబిరం జరిగిందని ఇందులో దాదాపు 300 పైగా మంది ఉచిత కంటి చికిత్స సద్వినియోగం చేసుకున్నారని వీరిలో ఈరోజు 30 మందిని ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ కు పంపించడం జరుగుతుందని ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి రేపు మనసటి రోజు తిరిగి వారిని వారి నివాసానికి పంపడం జరుగుతుందని ఇటువంటి సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరానికి 4 సార్లు కంటి శిబిరము, 2 సార్లు గుండె చికిత్స మరియు వివిధ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరాలు అలాగే పేదవారికి ఆపన్న హస్తంగా ఆదుకోవాలని ఉద్దేశంతో హాస్టల్లో గాని స్కూళ్లలో గ్రంథాలయాల్లో గాని వివిధ సదుపాయాలు లేని వాటికి లయన్స్ క్లబ్ సేవలు తో అవసరమున్న వస్తు సామాగ్రి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం రాకేష్ సెక్రెటరీ ఇల్లెందుల శ్రీనివాస్, క్యాషియర్ ఇందూరు రాకేష్, జెడ్సికోట గంగాజీవన్, ఆర్. తుకారం, మహాజన్ నరసింహులు మహాజన్ శివకుమార్. దొంతుల ఆంజనేయులు, ఇల్లందుల వెంకటేశు, కోటగిరి తిరుమల చారి, జోగ జగదీశ్వర్ దొంతుల పవన్, చెర్ల పెల్లి అరుణ్ దీప్ గౌడు, ముత్యాల ఆనంద్ రెడ్డి, ముక్క మృత్యుంజయ, నాంపల్లి పెద్ద శ్రీనివాస్, ఆల్రౌండర్ గంగాధర్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో రాణించిన మండ శివకుమార్ గౌడ్

**ఉత్తమ ప్రతిభ పురస్కార్ అవార్డు అందజేస్తున్న వేముల మహేందర్ గౌడ్**

**హన్మకొండ ఆగస్టు 02 (ప్రజామంటలు):** గోపా హన్మకొండ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ ల నేతృత్వంలో పదవతరగతి రాణించిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ విద్యార్థులకు హన్మకొండ జిల్లా హంటర్ రోడ్ లో గల గోపా జిల్లా కమిటీ



కార్యాలయంలో ఉత్తమ ప్రతిభా పురస్కార్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి లో ఉత్తీర్ణత చెందిన 20 మంది, ఇంటర్ లో రాణించిన 20 మంది విద్యార్థులను ఎంపిక చేయగా.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన మండ శివకుమార్ గౌడ్ ఇంటర్ లో 972 మార్కులు సాధించగా ఉత్తమ ప్రతిభా పురస్కార్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారం అవార్డు అందుకున్నాడు. ఆ విద్యార్థినీ వేముల మహేందర్ గౌడ్ ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంటో అందజేసి, మెడల్ ను ఐదు వేల రూపాయల నగదును అందజేసి విద్యార్థినీ అభినందించారు. విద్య ద్వారానే గడో క్లాస్ లో అన్ని రంగాల్లో రాణిస్తారని, నిరుపేద గౌడ విద్యార్థులకు చెందిన అభివృద్ధి చెందుతారని భావించి గోపా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం హర్షనీయమన్నారు. అనంతరం నిరంతరం కృషి చేస్తున్న హన్మకొండ గోపా గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ లను వేముల మహేందర్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు బుర్ర వెంకటేష్ గౌడ్, జై విభాగం రాష్ట్ర కార్యదర్శి బుర్ర రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భరత మాత చిత్ర పటం అందజేసిన "తపస్"

**కొడిమ్యాల ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య%శీ% వచ్చి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంపెల్లి మల్లేశం కు భరత మాత చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి ఏనుగు ఆదిరెడ్డి, మండల అధ్యక్షుడు గుడి భూపతి రెడ్డి, మండల తపస్ నాయకులు ఎర్రోజు మోహనా చారి, ముమ్మాడి హరికృష్ణ, కొండూరి సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# యేరు దాటి తెప్ప తగలేసిన కెసిఆర్

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 02 (ప్రజామంటలు):** ప్రజల అసౌకర్యాన్ని గుర్తించి గత పాలకులు పరిపాలన సౌలభ్యం కొరకు గ్రామాలలో వీఆర్వో వ్యవస్థను బలపరిచి పాలనను ప్రజలవద్దకే తెచ్చి చక్కటి పాలన అందించిన చరిత్ర మనం విన్నాం.అందుకు భిన్నంగా నేటి పాలకుడు విఆర్వో వ్యవస్థను రద్దు చేసి వ్యవస్థలను చిన్నా భిన్నం చేయడం తెలంగాణ జనసమితి పార్టీ పూర్తిగా ఖండిస్తుంది. గతంలో విఆర్వో అధికారులు గ్రామస్థాయిలో భూముల వివరాలు అలాగే సాగుకనుకూల, అననుకూల వివరాలు రైతువారిగా రికార్డ్ చేయడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ప్రధాన భూమిక పోషించేవారు. అవినీతి సాకుతో వారిని తొలగించడం అంటే ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లు కాలబెట్టుకున్నట్లుంది.అవినీతి నిర్మూలనకు కఠిన చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా ప్రభుత్వం తన అసమర్థత కప్పిపుచ్చుకునేందుకే విఆర్వో వ్యవస్థ రద్దు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము. గ్రామాలలో పడావులుగా పడి ఉన్న పెత్తందార్ల భూముల వివరాలు నేటివరకు విఆర్వోల ద్వారా సేకరించి భూసాములు, పెత్తందార్ల భూములకు చట్టబద్ధత తీసుకొచ్చే కుట్రలో విఆర్వోలను వాడుకొని తుదకు వారినే ప్రజలమధ్య దోషులుగా నిలిపి తల్లిలాంటి రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి వారిని గెంటివేయడం శోచనీయం. గ్రామీణ స్థాయిలో ప్రజలలో నెలకొన్న గందరగోళ పరిస్థితులకు వెంటనే నివృత్తి చేసి ప్రభుత్వ పాలన పారదర్శకంగా ప్రజలవద్దకు ఎలా చేర్చుతారో తెలుపకుండా సెన్షేషనల్ కొరకు వ్యవస్థలు నాశనం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇప్పటికే గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలవల్ల ప్రజలు సతమతమైతుంటే ప్రభుత్వం మిన్నకుండుట విచారకరం. ప్రభుత్వ విభాగాల్లో పేరుకుపోయిన అవినీతి నిర్మూలనకు కఠిన చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా ఉన్న వ్యవవస్థను రద్దు చేసి నూతన రెవెన్యూ వ్యవస్థను నెలకొల్పాలనుకోవడం సత్ఫలితాలు ఇవ్వదని హెచ్చరిస్తూ,




గ్రామాల్లో ప్రజలకు ఏ మాత్రం అసౌకర్యం కల్పించిన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో చింతకుంట శంకర్, జనసమితి పార్టీ జిల్లా కార్యదర్శి కంతి రమేష్, జనసమితి పార్టీ మండల అధ్యక్షులు గూడ రాజారెడ్డి, మాజీ ఎంపిటిసి, రైతు నాయకులు పత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి చారి, యువ జనసమితి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే డా. రాజయ్య

రఘునాథపల్లి మండలం లక్ష్మితండా (రామచంద్రపురం) గ్రామంలో తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవములు చేశారు. మొదటగా ఉపాధి హామీ నిధుల నుండి రూ.6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎంసీఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి రూ.12.60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబడిన వైకుంఠధామం(స్మశాన వాటిక)ను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. లక్ష్మితండా (రామచంద్రపురం) గ్రామంలో ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుండి రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన అంతర్గత సిసి రోడ్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ ముందు సర్పంచ్ పయ్యావుల లావణ్య-కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి , ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కెసిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా చిన్న రాష్ట్రాలు అభివృద్ధి సోపానాలని భావించి ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలు , కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందని, పల్లె ప్రగతి అనే వినూత్నమైన కార్యక్రమం ప్రవేశపెట్టి రాష్ట్రంలో ఉన్న 12769 గ్రామ పంచాయతీలకు నెలకు తలకొకంటికి 1632 రూపాయల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.256 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఘనపురం నియోజకవర్గానికి వస్తే 67 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి కలిగి 8 ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు అంతేకాకుండా ధర్మసాగర్, గణపురం,



గండిరామారం, చిటకోడూరు, ఉప్పుగల్లు, అశ్వారావుపల్లి మరియు నవాబుపేట రిజర్వాయర్లు లాంటి 8 రిజర్వాయర్లు కలిగిన నియోజకవర్గం అని తెలిపారు. అందులో అశ్వారావుపల్లి, చిటకోడూరు మరియు నవాబుపేట రిజర్వాయర్ లతో రానున్న రోజుల్లో లింగాల ఘనపురం మండలం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే డా. రాజయ్య సహపంక్తి భోజనం చేశారు.

## విద్యార్థుల కలలను సాకారం చేసిన మల్లాపూర్ సహకార కేంద్ర (కేడిసిసి) బ్యాంకు

**తహసీల్దార్ చేతుల మీదుగా ఋణ మంజూరి పత్రాల అందజేత**

**మల్లాపూర్ ఆగస్టు 02 (ప్రజా మంటలు):** మండల కేంద్రంలో గల ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కెడిసిసి). పలువురు



విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు తమ తోడ్పాటునందించి బాసటగా నిలిచింది. వివరాల్లోకి వెళితే.... మండలం లోని పలు గ్రామాలకు సంబంధించిన రైతుల యొక్క కుమారులు డిగ్రీ చదువును పూర్తి చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికా మరియు యుకే వెళ్ళాలనే తన ఆకాంక్షను తన తండ్రి ద్వార సదరు బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా తక్షణమే స్పంధించిన బ్యాంకు అధికారులు రైతుల కు గల వ్యవసాయ భూమి కి సంబంధించిన పత్రాలను పరిశీలించి విషయాన్ని ఉన్నతాధికారుల సూచనలతో సకాలంలో ఋణము మంజూరు చేయడంలో కీలక పాత్ర వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన రైతులను ఆదుకోవడానికి తమ సంస్థ ఎప్పుడూ ముందంజ లో నే ఉంటుందని, ఇందుకు గాను మా ఉన్నతాధికారుల సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. విద్యార్థుల ఉన్నత చదువుల విషయంలో మా వంతుగా తోడ్పాటు నందించినందుకు చాల సంతృప్తిగా ఉందని తెలిపారు. ఋణం పొందిన విద్యార్థులు వంగ సాయికిరణ్ తండ్రి శేఖర్ మొగిలిపేట,




దుంపెట ప్రవీణ్ తండ్రి ముత్తన్న రాఘవపేట, ఎనడ్ల రాజశేఖర్ తండ్రి లింగారెడ్డి మొగిలిపేట, యెలేటి సురేష్ తండ్రి లక్ష్మారెడ్డి దామరాజ్ పల్లి కి చెందినవారు. ఈ సంధర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కెడిసిసి బ్యాంకు యాజమాన్యానికి, సీఈవో ఎన్. సత్యనారాయణకు, ఛైర్మెన్ కొండూరి రవీంధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ రవీంధర్, మొగిలిపేట గ్రామ సర్పంచ్ వనతడుపుల నాగరాజు, బ్యాంకు మేనేజర్ ప్రవీన్ కుమార్, విశ్రాంత బ్యాంకు మేనేజర్ ఎం. గంగాధర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది దేవరాజ్, వినాయక్, రవి కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ

- **50 పడకల మాత, శిశు సంరక్షణ ఆసుపత్రి భవనం మంజూరు**
- **రూ.7.50 కోట్లు మంజూరు**
- **సిఎం, మంత్రి హరీష్ రావు కు కృతజ్ఞతలు తెలిపిన హుస్నాబాద్ ఎమ్మెల్యే**

**హుస్నాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు):** తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే పలు ఆరోగ్య పథకాలతో అండగా నిలుస్తున్న ప్రభుత్వం హుస్నాబాద్ కేంద్రంలో కొత్తగా 50 పడకల సామర్థ్యంతో మాతా శిశు సంరక్షణ కేంద్రంను మంజూరు చేసింది. ఇటీవల హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆసుపత్రిని సందర్శించి సమీక్ష నిర్వహించారు. హుస్నాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణం కోసం రూ. 7.50 కోట్లు మంజూరు చేసినందుకు గాను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ముఖ్యమంత్రి కేసీఆర్ కి వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజల సంరక్షణ దృష్టిలో ఉంచుకొని హుస్నాబాద్ కేంద్రంలో అన్ని సదుపాయాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని నిర్మించి,తల్లీబిడ్డకు మరింత భరోసా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.మాతా శిశు సంరక్షణ కేంద్రం కోసం రూ. 7.50 కోట్లు మంజూరు చేయడం పట్ల నియోజకవర్గంలోని 160 గ్రామాలతో పాటు గిరిజన తండాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HM&FW Department - Administrative sanction for Construction of new Mother & Child Health wings under National Health Mission for the financial year 2022-2023 - Orders - Issued.

HEALTH, MEDICAL AND FAMILY WELFARE (H) DEPARTMENT

G.O.Rt.No.482 Dated:02.08.2022
Read

From CHFW and NHM, Hyderabad, Lr.Rc.No.444/A7/SPMU-NHM 2018-22, Dt.01.08.2022

ORDER:

In the circumstances reported by Commissioner of Health & Family Welfare, Mission Director, National Health Mission, Hyderabad in the reference read above, Government hereby accord administrative sanction for an amount of Rs.22.50 crore for construction of new Mother & Child Health wings under National Health Mission for financial year 2022-23 as detailed below with the conditionality that layout will be as per Government of India norms:

| FMR Code | Activities | Amount Approved (Rs.in crore) |
|---|---|---|
| RCH-1 MH | Construction of 50 bedded MCH wing at Zaheerabad | 7.50 |
| | Construction of 50 bedded MCH wing at Medchal Hospital | 7.50 |
| | Construction of 50 bedded MCH wing at Husnabad Hospital in Siddipet District | 7.50 |
| Grand Total | | 22.50 |

2. Commissioner of Health and Family Welfare and Mission Director, National Health Mission, Hyderabad shall take further action accordingly.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సికింద్రాబాద్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** నాగుల పంచమి పర్వదినాన్ని



పురస్కరించుకొని మంగళవారం గాంధీనగర్ లోని నాగదేవత నల్లపోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులు భారీ సంఖ్యలో పూజలు చేశారు. వేకువజామున 5 గంటల నుంచే ఆలయానికి భక్తుల రాక ఆరంభమైంది. సాయంత్రం వరకు దాదాపు వెయ్యిమందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకొని నాగదేవతకు పూజలు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.ప్రసాద్, పూజారి శ్రీనివాసులు తెలిపారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పంచమి రోజున నాగుల పంచమి వేడుకలు ఆలయంలో ఘనంగా జరుగుతాయని ఆలయ పూజారి వివరించారు. కార్యక్రమంలో బీజేపీ ప్రచార కార్యదర్శి ఎల్లకొండ శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర బహిరంగ సభకు జనగామ నుండి భారీగా తరలిన జనం

**జనగామ ఆగస్టు 02 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ 3 వ విడత ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా



యాదగిరిగుట్టలో జరుగు భారీ బహిరంగ సభకు జనగామ జిల్లా నుండి భారీ ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి జండా ఊపి వాహన ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ.... ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సభకు జనగామ జిల్లా నలుమూలల నుంచి 7000 సంఖ్యను తరలించడం జరిగిందని తెలిపారు. భాజపా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని రాబోయే రోజులు భాజాపావేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు సిరికొండ విద్యాసాగర్ రెడ్డి, గాడిపల్లి ప్రేమలతా రెడ్డి, ఉడుగుల రమేష్, బొట్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి చంద్రగుప్త, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, రూరల్ మండల అధ్యక్షులు తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి సందీప్ సంపత్, మధు మహేష్ పాల్గొన్నారు.

## పుట్టినరోజున అన్న ప్రసాద వితరణ, విద్యార్థులకు 50 కుర్చీలు అందజేత

**జనగామ ఆగస్టు 02 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ ఆద్వర్యములో స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఫస్ట్ విడిజి లయన్ ఎన్.




వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే స్థానిక సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు దాదాపు 50 కుర్చీలు అందించారు. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో డిస్టిక్ లైజనింగ్ ఆఫీసర్ లైన్ కృష్ణ జీవన్ బజాజ్, ఆర్ సి లయన్ గంగిశెట్టి ప్రమోద్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ,డైమండ్స్ అధ్యక్షుడు లయన్ గందె వేణు, కార్యదర్శి బిజ్జాల నవీన్, తక్షణ పూర్వ అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్, చార్టర్ అధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, లయన్ పులిగిల్ల సంజయ్ లయన్ గొడిశాల శివరామకృష్ణ, పరుషు సిద్దయ్య పాల్గొన్నారు.

## త్రికూటేశ్వర ఆలయంలో నాగుల పంచమి వేడుకలు

**భీమదేవరపల్లి ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** మండలంలోని పలు గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముత్తారంలోని శ్రీ త్రికూటేశ్వర ఆలయం వద్ద గల పుట్టల వద్ద పూలు, పండ్లతో భక్తులు పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు ఇతర



గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున వచ్చి, పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు తరలి రావడంతో ఆలయ ఆవరణ సందడిగా మారింది. గ్రామస్థులు కాశిరెడ్డి పద్మ, పూరడి మానస, దేవరాజు సునీత, ఏనుగు స్వరూప, అంబిరు కవిత, పూరడి భారతి, ఏనుగు వజ్రమ్మ, పూరడి సత్తమ్మ, ఏనుగు సరిత, ఏనుగు కోమల, వడ్డేపల్లి సునీత, పూరడి వనమాల, బొక్కల స్రవంతి, దేవరాజు హరిత, లక్ష్మి, మోకిడి శ్రావణి, మామిడాల శారద తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య వాద గొంతుక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**చిగురుమామిడి ఆగస్టు 02 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఈరోజు గౌడ సంఘం అధ్యక్షులు పులి పరుశరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ సంఘ



సమావేశంలో గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్స్ అందరూ ఐక్యంగా ఉండి రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి అని అన్నారు. గౌడ పేద కుటుంబానికి ఏ ఆపద వచ్చినా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు త్వరలో మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు కొరకు అందరం కృషి చేయాలన్నారు. దీనికి గాను 5016/ విగ్రహం ఏర్పాటు కొరకు ముదిమాణిక్యం గౌడ సంఘం విరాళంగా ఇవ్వడం జరిగింది బడుగు బలహీన పేదల పాలిట ఆపద్బాంధవుడు గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీశాలి ఔరంగజేబు కు ముచ్చెమటలు పట్టించిన పోరాటయోధుడు రాజరికం లో వికసించిన సామ్యవాద గొంతుక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. సమకాలిన రాజకీయాలకు ఆయన పోరాటం ఆదర్శనీయమని అన్నారులిఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు ఆకుల మొగిలి గౌడ్, బుర్ర పరశురాములు గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, దేశిని రాజయ్య గౌడ్, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, బత్తిని సురేష్ గౌడ్, గ్రామ గౌడ సంఘం ఉపాధ్యక్షులు ముంజ కుమారస్వామి గౌడ్, కమిటీ సభ్యులు పచ్చిమట్ల మధుసూదన్ గౌడ్, బొంగోని శ్రీనివాస్ గౌడ్. ముంజ చంద్రయ్యగౌడ్. బొంగోని రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను వెంటనే శిక్షించాలి

### న్యాయస్థానం ముందు న్యాయవాదుల నిరసన

**హుస్నాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్ట్ ఎదుట నిన్న ములుగులో న్యాయవాది మల్లారెడ్డి దారుణ హత్యను



ఖండిస్తూ హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హైకోర్టు న్యాయవాదులు వామనరావు దంపతులను, నిన్న ములుగులో న్యాయవాది మల్లారెడ్డిని దుండుగలు దారుణంగా హత్య చేయడాన్ని న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. వెంటనే ఫాస్టగ్ కోర్టులను ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదిశగా న్యాయవాదులు ఐక్యతగా ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# డిగ్రీ ఫలితాలలో హవా చాటిన రామకృష్ణ విద్యార్థులు

**జగిత్యాల ఆగస్టు 02 (ప్రజామంటలు):** శాతవాహన యూనివర్సిటీ ఈరోజు విడుదల చేసిన డిగ్రీ 6వ సెమిస్టర్ ఫలితాలలో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి ప్రతిభ కనబరిచినారు. బిఎస్‌సి విభాగంలో ఎం ప్రత్యూష 9.32, ఐ కవిత 9. 0 బి. అనూష 8.93, పి. శ్రీజ 8.89, లక్ష్మీ ప్రసన్న 8.8 కే. దీపిక 8.72, ఉమామహేశ్వరి 8.71, మేఘన 8.67, షేక్ సానియా 8.54, ఎం కావ్య 8.52సాధించినారు. అలాగే బీకామ్ విభాగంలో బి



మౌనిక 9.0, ఎం మనీషా 8.4, మేకల రమ్య 8.36 మార్కులతో అగ్రస్థానంలో ఉన్నారు. ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, అధ్యాపక బృందం మరియు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# రోగుల సేవలో మేల్ నర్సింగ్ బ్రదర్స్

- మేల్ నర్సులకు పెరుగుతున్న డిమాండ్.
- మేటర్నిటే మినహా అన్ని విభాగాల్లో సేవలు
- ఉమ్మడి జిల్లాలో 500 మందికి పైగా నర్సింగ్ బ్రదర్స్

**జగిత్యాల ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** నర్స్ అనే పేరు వింటేనే ఆస్పత్రుల్లో అమ్మలా, అక్కలా వైద్య సేవలు అందించే స్టాఫ్ నర్సులు అందరికీ గుర్తుకొస్తారు. దేవతల్లాంటి తెల్లని యూనిఫామ్ ధరించి,నెత్తిన క్యాప్ పెట్టుకొని విధులు నిర్వహించే మహిళా నర్సులు అందరికీ తెలుసు.కానీ నర్సులు అంటే సిస్టర్స్ మాత్రమే కాదు బ్రదర్స్ కూడా ఉంటారని అతి తక్కువ మందికి తెలుసు. మహిళలకే ప్రత్యేకము గా ఉన్న నర్సింగ్ వృత్తిలో పురుషులు సైతం రాణిస్తున్నారు. ఆస్పత్రుల్లో విశేష సేవలు అందిస్తున్నారు. గత 15 ఏళ్లుగా నర్సింగ్ కాలేజీల్లో ప్రభుత్వం పురుషులకు మేల్ నర్సులుగా అడ్మిషన్లు కల్పిస్తోంది. ప్రసూతి విభాగంలో మినహా అన్ని వైద్య విభాగాల్లో సేవలు అందిస్తున్నారు.

**ఉమ్మడి జిల్లాలో 320 మంది మేల్ నర్సులు..**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 600 వరకు ప్రైవేట్ ఆస్పత్రులున్నాయి. వీటిల్లో దాదాపు 4వేల మంది వరకు మహిళా నర్సులు పనిచేస్తున్నారు. 500 వరకు పురుష నర్సులు ఉన్నారు. వీరిలో మహిళా నర్సులు చాలామంది మేటిర్నిటీ ఆస్పత్రుల్లో,



కొందరు వివిధ శరీర విభాగాలకు సంబంధించిన కంటి, చెవి, ముక్కు, దంత, ఛాతీ, హార్ట్, తదితర ఆస్పత్రుల్లో పనిచేస్తున్నారు. కాగా మేల్ నర్సులు మేటిర్నిటే ఆస్పత్రులు మినహా అన్ని ఆస్పత్రుల్లో పని చేస్తున్నారు. కరీంనగర్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 320 మంది మేల్ నర్సులు పని చేస్తుండగా, 380 మంది నర్సింగ్ కాలేజీల్లో చదువుతున్నారు.పెద్ద పల్లి జిల్లాలో 50 మంది, జగిత్యాల జిల్లాలో 15 మంది, సిరిసిల్ల జిల్లాలో 25 మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్నారు. మేల్ నర్సులు ఎక్కువగా రాత్రి విధుల్లో సేవలు అందిస్తున్నారు. కరోనా సమయంలో ఐసోలేషన్ వార్డుల్లో మహిళా నర్సులతో పాటు మేల్ నర్సులు పని చేయడం చూశారు. నర్సింగ్



వృత్తికి విదేశాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి .డిమాండ్ కారణంగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో పురుషులను నియమించు కుంటున్నట్లు కొందరు డాక్టర్లు మా ప్రతినిధి తో అన్నారు. గతంలో మహిళలు సైతం ఎక్కువగా ఇష్టపడని ఈ నర్సింగ్ కోర్సుల్లో ప్రస్తుతం మహిళలు ఎక్కువగా చదువుతుండగా, పురుషులకు తక్కువ సీట్లు ఉండడంతో ఆ స్థాయిలోనే చదువు తున్నారు. ఇప్పుడిప్పుడే మేల్ నర్సుల ప్రాధాన్యత పెరుగుతోంది.

**నర్సులు భవిలో దేవతలు.....**

**హరి అశోక్ కుమార్, గౌరవ అధ్యక్షుడు,టీ ఉద్యోగుల జేఏసీ, జగిత్యాల జిల్లా**

నర్సులు సిస్టర్స్ అయినా, బ్రదర్స్ అయినా వారు అందించే సేవలు వెలకట్టలేనివి. కోవిడ్ రోగులకు ప్రాణాలకు తెగించి వార్డుల్లో విధులు నిర్వహించారని,తమకు సైతం కోవిడ్ సోకినా భయపడక కుటుంబ సభ్యులే దూరంగా ఉన్న పరిస్థితుల్లో కోవిడ్ రోగులకు భరోసా కల్పిస్తూ వేలాది మందిని మళ్ళి ఆరోగ్యంగా ఇంటికి వెళ్లేలా చేశారు. హైదరాబాద్ కు చెందిన మేల్ నర్సు, నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రుదావత్ లక్ష్మణ్ 2022 సంవత్సరం నకు జాతీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు పొందారు. రెగ్యులర్ నర్సులకు పదోన్నతులు కల్పించాలి. కాంట్రాక్ట్, రెండో ఏ.ఎన్.ఎం ల సర్వీసెస్ పెర్మినెంట్ చేయాలి. నర్సింగ్ కాలేజీల్లో మేల్ నర్సింగ్ సీట్లు పెంచాలి.

**అత్యవసర సేవలు అందిస్తున్నాం**

**సురేందర్, మేల్ నర్సు, జిల్లా ప్రధాన ఆస్పత్రి, జగిత్యాల**

మేల్ నర్సుల అవసరం ఎంతో ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యవసర సమయంలో రోగులకు అండగా ఉంటున్నాం. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి గాని, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స మేమే చేస్తుంటాం. మేల్ నర్సెస్ సీట్లు తక్కువగా ఉన్నాయి. పెంచాలని కోరుతున్నాం.

# ఓ కార్యదర్శి అనుమతిచ్చారు

- మరో కార్యదర్శి నోటీసు జారీ చేశారు
- అక్రమ నిర్మాణాలన్నీ సక్రమాలై పోతాయా..?
- గ్రామాల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

**రాయికల్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని



పలు గ్రామాల్లో అధికారుల చేతివాటం, ప్రజా ప్రతినిధుల అండదండలతో ఎటువంటి అనుమతులూ లేని అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. తాజాగా భూపతిపూర్ గ్రామ శివారులో 6 నెలల క్రితం నిర్మిచిన ఓ ఇంటికి అనుమతులు లేవని పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ నోటీసు జారీ చేశారు. ప్రస్తుతం వైన్స్ షాప్ నిర్వహిస్తున్న 1-93/3 ఇంటి నెంబర్ నందు ఒడ్డెలింగాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి కవిత 29 డిసెంబర్ 2021 ఇంటి యజమానికి ఓ ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. దానికి సరిగ్గా 9 రోజుల ముందే సంబంధిత హౌస్ టాక్స్ వసూలు చేసేందుకు రూ. 2,572 లను చెల్లించేందుకు ఆ ఇంటి యజమానికి నోటీసు కూడ జారీ చేశారని సమాచారం. అసలు ఈ వివాదం అంతా నూతన మండల కేంద్రం అంశం తెరపైకి రావడంతో గ్రామాల సరిహద్దు పోరుకే అని కొందరు ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు. మరో వైపు పంచాయితీ కార్యదర్శులు ఆ నిర్మాణం భూమి ఏ సర్వే నెంబరో తెలియక అయోమయంగా వ్యవహరిస్తున్నారని, సర్వే నెంబర్ 58 ప్రభుత్వ భూమి అని ఓ కార్యదర్శి, సర్వే నెంబర్ 61 అని మరో కార్యదర్శి భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు గ్రామాల సరిహద్దు ప్రాంతాన్ని గుర్తిస్తే తప్పా ఆ నిర్మాణం సక్రమమైనదేనా....? అనే విషయం తేలాల్సి ఉంది. కాగా ఎలాంటి అనుమతులు లేకుండా చింతలూరు గ్రామంలో మరో



అక్రమ నిర్మాణం జరుగుతున్నా రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గి అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని పలువురు చెబుతున్నారు. ఈ రెండు నిర్మాణాలు రహదారికి ఆనుకొని ఉన్న కనీసం అధికారుల దృష్టి ఒక్క రోజైన వాటిపై పడక పోవడం కొస మెరుపు. ఇక చింతలూరు గ్రామంలోని అనుమతులు లేని ఓ ఇంటి నిర్మాణం గురించి పంచాయితీ కార్యదర్శి వినోద్ ను వివరణ కోరగా అనుమతులు లేని నిర్మాణం జరుగుతుంది వాస్తమేనని, ఈ రోజు లేదా రేపు నోటిస్ ఇస్తామని సమాధానమిచ్చారు. ఈ రెండు నిర్మాణాలు రెవెన్యూ, అటవీ శాఖల పరిధిలోని సర్వే నెంబర్లలోనే జరిగినట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలు చేపడితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# వివాదస్పద పూజారి వ్యవహారంలో తలసాని జోక్యం సరికాదు

- వెంటనే పూజారిపై చర్యలు తీసుకోండి
- ఎండోమెంట్ మినిస్టర్ కు మాజీ మంత్రి ఫిర్యాదు


**సికింద్రాబాద్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** సనత్ నగర్ హనుమాన్ దేవస్థానం కాంప్లెక్స్ లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పూజారి విజయేంద్ర చారి అనేక వివాదాల్లో చిక్కుకొని, భక్తుల మనోభావాలకు భంగం కలిగిస్తున్నందున వెంటనే అతడిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి , సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరన్ రెడ్డికి లేఖ రాశారు. ఆలయ పవిత్రతకు భంగం కలిగించడమేకాకుండా మహిళా భక్తులతో అసభ్యకరంగా ప్రవర్తించిననట్లు వచ్చిన ఆరోపణల నేపధ్యంలో గతంలో సదరు పూజారిని హనుమాన్ ఆలయం నుంచి తొలగించి, అదే కాంప్లెక్స్ లోని పోచమ్మ ఆలయంలో నియమించారని తెలిపారు. అయితే ఈనెల 1 సోమవారం ఉదయం హనుమాన్ కాంప్లెక్స్ ఈవో తో పాటు దాదాపు ఏడు దేవాలయాల పూజారులను మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తన నివాసానికి



పిలుపించుకొన్నారన్నారు. దాంతో ఆ రోజున ఏడు ఆలయాలకు పూజారి లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. అలాగే సదరు వివాదస్పద పంతులు విజయేంద్ర చారిని తిరిగి హనుమాన్ ఆలయ పూజారిగా బాధ్యతలు అప్పగించాలని మంత్రి ఈవోకు చెప్పడం దారుణమన్నారు. మంత్రి నేరుగా ఆలయ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ఏమిటని మర్రి శశిధర్ రెడ్డి మండిపడ్డారు. వెంటనే వివాదస్పద పూజారిని విధుల్లో నుంచి తొలగించకపోతే భక్తులు మూకుమ్మడిగా ఆందోళన చేస్తారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.

# దళితులను ఆదుకుని, దళితుల్లో వెలుగు నింపే పథకమే "దళిత బంధు"

**ధర్మపురి ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** దేశంలో ఇలాంటి పథకాలు గత 65 ఏండ్లగా ఎవరు తీసుక రాలేదని నిరుపేద దళితుల్లో వెలుగు నింపే గొప్ప పథకమే దళిత బంధు అని, ఇది దేశానికే ఆదర్శ%శీ%గా నిలిస్తుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ధర్మపురిలో మంగళవారం నియోజకవర్గ స్థాయి దళిత బంధు లబ్ది దారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని 100 మంది అర్హులైన లబ్ధిదారులకు ఆస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే ఒక వర్గాన్ని సర్వతోముఖ వికాసానికి బాగు చేయాలన్న సంకల్పంతో అనేకసార్లు ఆలోచించి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న ఉన్నతమైన ఆలోచనలో రూపుదిద్దుకున్నదే దళిత బంధు పథకమని ఈ పథకం ద్వారా దళితులు ఎవరి చేయూతకు ఎదురు చూడక ఆర్థిక పురోగతి సాధి స్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి, జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## అంబారిపేట గుట్టపై డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ వినియోగించిన ఫారెస్ట్ అధికారులు

**జగిత్యాల ఆగష్టు 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో హరిత



వనాలను పెంచడానికి ఫారెస్ట్ అధికారులు సరికొత్త టెక్నాలజీని వాడుతున్నారు. సాధారణ అవసరాలకు వాడే డ్రోన్ల ద్వారా సుదూర తీరాల్లో, గుట్ట ప్రాంతాల్లో విత్తనాలను నాటడానికి సీడ్ బాల్స్ ని వినియోగించారు. దాదాపు 25 వేల విత్తనాలను చేరుకోవడానికి సమస్యాత్మకంగా ఉండే ఎత్తైన గుట్టలు లాంటి ప్రాంతాల్లో మొక్కలు నాటడానికి కృషి చేస్తున్నామని జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. సాధారణంగా మొక్కలు నాటడానికి అత్యధిక సమయం తీసుకునే ఎత్తైన ప్రాంతాలలో లక్ష్యంగా చేసుకుని అత్యాధునిక టెక్నాలజీని వాడటం ద్వారా దాదాపు ఒక కిలోమీటరు వరకు అంబారిపేట గుట్ట ప్రాంతంలో 25 వేల వరకు సీడ్ బాల్స్ వదిలివేయగలిగాం అని ఆయన తెలిపారు. విత్తనాలకు తగిన పోషకాలతో కూడిన సీడ్ బాల్ ద్వారా అటవీ విస్తరణ త్వరితగతిన జరుగుతున్న విషయం తెలిసిందే విత్తనం నుండి మొక్క గా పరిణామం చెందే క్రమంలో ఎలాంటి క్రిమి కీటకాలకు ఆహారం గా మారే అవకాశం లేకుండా విత్తనాలు తమ చుట్టూ ఉన్న మట్టి ద్వారా పోషకాలను అందుకోగలుగుతారు. దీనికి తోడుగా టెక్నాలజీ వాడడంతో అతి తక్కువ సమయంలో ఎక్కువ మొక్కలను నాటే ఈ ప్రక్రియ విజయవంతంగా జగిత్యాల అటవీశాఖ అధికారులు పూర్తి చేయగలిగారు.

# వెంకన్న ఆలయ నిర్మాణానికి సహాకారమందిస్తాను

### కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** సీతాఫల్ మండి డివిజన్ శ్రీనివాసనగర్ లోని శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ



పునర్నిర్మాణానికి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని కేంద్రమంత్రి, సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందనరావు, పలువురు బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి బాలాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణకలశంతో వేదపండితులు ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతు ప్రసన్న వేంకన్నస్వామి ఆలయాన్ని అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్ధి, ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించాలని అభిలషించారు. ఈనెల 4వ తేదిన నిర్వహించే ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి హజరు కాలేకపోతున్నానని, స్వామివారిని దర్శించుకునేందుకు ముందుగా వచ్చానని తెలిపారు. ఆలయ చరిత్ర, దేవాదాయశాఖ అనుమతులు, పునర్నిర్మాణ కార్యక్రమం తదితర అంశాలను ఆలయ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, ఈఓ రాజేష్‌కుమార్‌లు మంత్రికి వివరించారు. రెండేళ్లలో నిర్మాణపనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, అప్పటివరకు ఆలయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బాలాలయంలో స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకరభారతీస్వామి గురువారం ఉదయం ఆలయ పునర్నిర్మాణ శిలాన్యాస కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుంటానని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, ఈఓ రాజేష్‌కుమార్, మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డి, ఆలయ ప్రతినిధులు భాలభాస్కర్, ఆత్మరామసూర్య సుబ్రహ్మణ్యం, వేణుగోపాలరావు, శివశంకరన్, నారాయణన్, సుజయ్, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ సుందర్‌గౌడ్, మేకల సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాలను సందర్శించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి ఆగస్ట్ 02 (ప్రజామంటలు):** మండలం లోని తుమ్మెనాలలో మంగళవారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రైతుల పొలాలను సందర్శించారు. వరి నాట్ల సంబరాల కార్యక్రమాల్లో భాగంగా మహిళా రైతులతో కలిసి నాగలితో జంబు కొట్టి, నాట్లు వేసి క్షేత్రస్థాయిలో వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకప్పుడు వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుండి వ్యవసాయం ఒక పండగలా మారిందన్నారు. గ్రామాల్లో వరి నాట్లు సందర్భంగా క్షేత్ర స్థాయిలో రైతుల



సమస్యలు తెలుసుకోవడానికై తాను ఫీల్డ్ పర్యటన చేపట్టినట్లు మంత్రి తెలిపారు. రైతును రాజు చేసేందుకే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి జడ్పీటిసి బత్తిని అరుణ, వెల్గటూర్ జెడ్పీటీసీ సుధారాణి, యంపిపి చిట్టిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com